జన రాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 5 సంచిక - 02 పక్షపత్రిక జనవరి 16-31, 2014



## కబ్జాలను కూల్చేస్తాం...

## అక్రమ కేసులను ప్రతిఘటిస్తాం...







పాలెం బస్సు బాధితుల కుటుంబాలకు న్యాయం కోసం...





జబ్బార్ ట్రావెల్స్‌పై తక్షణ చర్యల కోసం లోక్‌సత్తా ఉద్యమం







మూసాపేట వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం



మోతీనగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన డా. జేపీ

జన రాజకీయం కోసం...

లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక జనవరి 16-31, 2014

సంపుటి - 5 సంచిక - 02

## లోపలి పేజీల్లో...

ప్రధానిగా విఫలమైన మన్మోహన్‌సింగ్..........6

అవినీతి నిరోధక చట్టంలో సమూల మార్పులు అవసరం..........7

వికటిస్తున్న జగన్ సమైక్య ముసుగు..........9

వరాల ఊబిలో మరోసారి బాబు..........11

అవినీతికి అడ్డుకట్ట వేసే ఆర్థిక విధానాలు....13

రాష్ట్రంలో క్షీణించిన వృద్ధిరేటు..........14

అసంఘటిత కార్మికులను ఆదుకోనేదెలా?..15

నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి..........18

రాష్ట్ర విభజన బిల్లుకు 12 సవరణలు....... 21

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే ..23

ప్రజా ఉద్యమాల వార్తలు..........24

## సంపాదక వర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు

### సంపాదక వర్గం

పి. రవిమారుత్
బండారు రామ్మోహన్‌రావు
ఓంకార్
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

బుక్ & కవర్ డిజైన్ : కె. శ్రీలత
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# ఈ పక్షం చాట్ మసాలా

1. పవర్ పాయింట్

"ఇక రాజ్యసభకే పోటీ చేస్తా..." - కేంద్రమంత్రి పవార్

**ఏ సభలో వుంటే ఏంటి... పవర్ వుండాలి... అదే పాయింట్**

2. మాఫియా నీతి

"మీడియా అతి పెద్ద మాఫియా" - జె.సి. ప్రభాకర్ రెడ్డి

**ఎవరి మాఫియా వాళ్లది... ఇతరుల దాంట్లో తలదూరిస్తేనే తంటా**

3. బొగ్గుల వేట

"లోక్‌సభ అభ్యర్థుల కోసం రాష్ట్రానికి రాహుల్ దూతలు"-

**ఇల్లు తగలబడి వీళ్లు ఏడుస్తుంటే... బొగ్గుల వేటకు బృందమా!**

4. మాఫీ బాబు - కాస్త ఆగు

"రైతుల రుణాలు మాఫీ... డ్వాక్రా రుణాలు మాఫీ..." - చంద్రబాబు

**మరో ఐదేళ్లు ఆగితే ఇంకా ఇంకా అప్పులు పెరుగుతాయి**

**బాబూ... అధికస్య అధికం ఫలం. అప్పటికి గాని కాలం కలిసి రాదు**

5. దండగ తిరుగుడు

"వై.కా.పా కు అధికారం తథ్యం" - యాత్రలో జగన్

**తథ్యం అయిన తర్వాత తిరుగుడు ఎందుకో? దండగ కదూ**

6. జంప్ డైలమా

"తెదేపా, వైకాపాల నుండి ఆహ్వానం వుంది" - కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. బండారు

**ఒకటైతే బాగుండేది.. రెండు ఆహ్వానాలుంటే డైలమా తప్పదు గదా**

7. స్వానుభావతత్వం

"మోడీపై యల్.ఇ.ఆర్ నమోదుకు గుజరాత్ పోలీసుల నిరాకరణ"

- సస్పెండైన ఇ.ఎ.యస్ ప్రదీప్ శర్మ

**సస్పెండైతే గాని సమస్యలు అర్థం కావు- స్వానుభావంతోనే గదా తత్వం బోధపడేది**

8. ఎరక్కపోయి - ఇరుక్కుపోయా

"సి.యం వస్తే హెలికాప్టర్ పేల్చేస్తాం" - పొన్నం ప్రభాకర్

**వార్త కోసం బాంబు పేలిస్తే... కేసులు ఎదురొచ్చాయి**

9. దించుడు దారి

"తండ్రి భుజాల మీద కూర్చొని నేనే ఎత్తు అంటే ఎట్లా...
దించితే తెలుస్తుంది" - టీ ఉద్యోగ నేతలకు కేసీఆర్ పరోక్ష హెచ్చరిక

**తమరు దించుడు ప్రారంభిస్తే.. వారు దంచుడు మొదలెడతారేమో చూడండి**

❖❖❖




# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,
బంజారాహిల్స్, హైదరాబాద్ – 500 034

**ఫోన్ నంబర్లు :**
***040- 23311817, 23311819, 23311820, 23312829***
**ఫ్యాక్స్ : *040-23310612***
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311817**

విడి ప్రతి : రు. ***10*** ,
ఏడాది చందా : రు. ***200***
మూడేళ్ళ చందా : రు. ***500***

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: *62007167836* ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

♦ ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# ఎన్నికల్లో ధనబలం : ఇ.సి. కసరత్తు

## సంపాదకీయం

ఎన్నికల్లో ధనబలాన్ని అడ్డుకునే మార్గాలను చర్చించడానికి భారత ఎన్నికల కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ఆర్థిక లావాదేవీల చుట్టూ పనిచేసే వివిధ ప్రభుత్వ శాఖల అధిపతులతో సమావేశాన్ని నిర్వహించింది. "ఎన్నికల వ్యయంపై పర్యవేక్షణ, నిఘా సమాచార సేకరణ, పరస్పర మార్పిడిలో సవాళ్లు" అన్న అంశంపై ఈ సమావేశం సమాలోచనలు జరిపింది. పన్నుల విభాగాల శాఖలు, భద్రతా సంస్థల మధ్య నిఘా సమాచార మార్పిడి మరింత పెరగాల్సిన అవసరం వుందని పలువురు అధికారులు అభిప్రాయపడినట్టు వార్తలొచ్చాయి.

ఓటర్లపై ధనబలం, మద్యం ప్రభావం రోజురోజుకీ పెరిగిపోతుందని దీనిని అరికట్టడం ఎన్నికల కమిషన్‌కు పెను సవాలుగా మారిందని దానిని అధిగమించడానికి ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి.

మొత్తం మీద ప్రతి ఎన్నికల సందర్భంలోనూ ఓట్ల కొనుగోళ్లనీ, మద్యం పంపిణీని అరికట్టడానికి ఏదో ఒక కొత్త ఆలోచనతో ఎన్నికల కమిషన్ తనదైన ప్రయత్నం చేస్తున్నది. కాని అవన్నీ రాజకీయ పార్టీల ఎత్తుల ముందు, అభ్యర్థుల జిత్తుల ముందు చిత్తు అవుతున్నాయి.

ఎన్నికల కమిషన్ ప్రతి నియోజకవర్గానికి నిర్దిష్టంగా ఎన్నికల పరిశీలకుల్ని నియమించడం ప్రారంభించింది. అభ్యర్థుల కార్యకలాపాలపై నిఘా పెట్టడానికి, ఖర్చుపై నిఘా వెయ్యడానికి వీడియోలను చిత్రీకరిస్తున్నది. ఎన్నికల ఖర్చు ఏరోజుకారోజు తనిఖీ చేసే పద్ధతి తెచ్చింది. దేనికి ఎంత ఖర్చు అన్న దానిని మదింపు చేసి అంతకు తక్కువ ఖర్చు చూపించడానికి వీలు లేకుండా అన్నింటి రేట్ల పట్టికలను అందజేస్తున్నది. రెండురోజుల పాటు మద్యం అమ్మకాలను నిషేధిస్తున్నది. డబ్బు సంచుల తరలింపులను అడ్డుకోవడానికి ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నది. కొన్ని కోట్ల రూపాయిలు స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు కూడా వస్తున్నాయి.

ఇంతచేసినా ఎన్నికల కమిషన్ నిర్ణయించిన ప్రచార ఖర్చుకు, అభ్యర్థులు చేస్తున్న వాస్తవ ఖర్చులకూ మధ్య పొంతన లేకుండా పోతున్నది. ఓట్ల కొనుగోళ్లు యథావిధిగా పచ్చిగా చెప్పాలంటే ప్రతి నియోజకవర్గంలో 60 శాతం మందికి ఓటుకు నోట్లు అందుతున్నాయి. మద్యం ఏరులై పారుతున్నది. ఇటీవల కొత్త పరిణామం వార్తకు నోటు పద్ధతి సాగిపోతున్నది. నగదు వార్తలతో పాటు టివీలలో నగదు దృశ్య ప్రచారం కూడా నిర్విఘ్నంగా సాగిపోతున్నాయి.

అందుచేత ఎన్నికల కమిషన్ తీసుకునే ఉపశమన చర్యలు, నిఘా చర్యలు సరిపోవని స్పష్టం అయింది. ఈ చర్యలు అవసరమే కాని ఇవి సరిపోవు. ఎందుకంటే అసలు రోగం ఎన్నికల వ్యవస్థలో వుంది. పార్టీల నడకలో వుంది. దానిని సరిదిద్దాలి. అందుకు తగిన సంస్కరణలు చేపట్టాలి. ఒక్క ఓటు మెజారిటీతో గెలుపు వున్న ఎన్నికల వ్యవస్థ వున్నంతకాలం ఓట్ల కొనుగోలు, ఇతర ప్రలోభాలు వుండి తీరతాయి. ధనబలం గల అభ్యర్థుల వైపే పార్టీలు మొగ్గు చూపుతాయి. ఎన్నికల్లో పెట్టుబడి తిరిగి సంపాదించుకునే అవినీతి మార్గాలు పుట్టుకొస్తాయి. అలాగే పార్టీల వ్యవస్థను జవాబుదారీతనంలోకి తేవాలి. అంటే ఎన్నికల వ్యవస్థను మార్చాలి, రాజకీయ అవినీతిని అంతం చెయ్యాలి. పార్టీలను పారదర్శకం చెయ్యాలి.

ఇవి లేకుండా ఎన్నికల కమిషన్ చేపట్టే చిట్కా వైద్యాలు అంతగా ప్రభావం చూపెట్టలేవు. ♦



**జనవరి 30 : నియోజకవర్గ కేంద్రాలలో ప్రజా సమస్యలపై సామూహిక సత్యాగ్రహం**

# ప్రధానిగా మన్మోహన్ సింగ్ విఫలమయ్యారు: జేపీ

ఆత్మరక్షణ భావనతో భుజాలు చరుచుకోవటం తప్ప ఒక గొప్ప నాయకుడి నుంచి ఆశించే లోతైన ఆత్మశోధన ప్రధానమంత్రి డా॥మన్మోహన్ సింగ్‌లో కనిపించలేదని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ వ్యాఖ్యానించారు.

తన పదేళ్ల పదవీకాలంపై ఢిల్లీలో ప్రధాని మీడియాతో జరిపిన ముఖాముఖిపై జేపీ స్పందిస్తూ.... 1971 తర్వాత తనకు మాత్రమే లభించిన గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేయటంలో ప్రధాని నిస్సందేహంగా విఫలమయ్యారన్నారు. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికలలో రాజీవ్ గాంధీ అధికారంలోకి వచ్చినా దాని వెనక సానుభూతి పవనాలు వంటి ఆదిమ మానవ భావోద్వేగాలు పని చేశాయన్నారు.

ఈ దేశానికి ఒక దిశను అందించటానికి 2004, 2009లో వచ్చిన చరిత్రాత్మక అవకాశాన్ని వినియోగించుకోవటంలో ప్రధాని విఫలమయ్యారని జేపీ అన్నారు.

"డా॥ మన్మోహన్ సింగ్ వ్యక్తిగత ఉద్దేశాలను, నిజాయతీని ఎవరూ ప్రశ్నించరు. వ్యక్తిగత నిజాయతీ అనేది ప్రధానమంత్రికి కనీస అవసరమే తప్ప అత్యుత్తమ అర్హత కాదు. భారత్ వంటి అసాధారణ సంక్లిష్టతలున్న దేశాన్ని నడిపించే ప్రధానమంత్రి అందరి ప్రయోజనాలనూ సమన్వయం చేసే శక్తిని కార్యరూపంలో చూపాల్సుంది" అని జేపీ అన్నారు.

ప్రజలతో, ముఖ్యంగా యువతరంతో తమకు ఎందుకు సంబంధం లేకుండా పోయిందో కాంగ్రెస్, ఇతర పార్టీలన్నీ ఆత్మపరిశీలన చేసుకోవాలని జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ◆

# 294 శాసనసభ స్థానాల్లోనూ పోటీ



మంచి రాజకీయం కోసం ప్రజలు మార్పును కోరుకుంటున్నందున రాష్ట్రంలోని 294 శాసనసభ స్థానాలకూ పోటీ చేయాలని భావిస్తున్నామని లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ్ వెల్లడించారు. కాంగ్రెస్, వైకాపా, తెదేపా, తెరాసలు వారసత్వ రాజకీయాలు నడుపుతున్నాయని, రాజకీయాల్ని కుటుంబ ఆస్తిగా భావిస్తున్నాయని విమర్శించారు. అవినీతి, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా లోక్‌సత్తా చేస్తున్న పోరాటాన్ని బలోపేతం చేసేందుకు తమతో చేతులు కలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోక్‌సత్తా ఒరవడితో వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)తో కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలిస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో పొత్తుల విషయమై పార్టీ జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్ నియోజక వర్గాలకు చెందిన జిలానీ, ఖాజా, మోసిన్‌ల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మైనార్టీ యువత జేపీ సమక్షంలో లోక్‌సత్తాలో చేరారు. ఈ సందర్భంగా జేపీ మాట్లాడుతూ.. అవినీతి, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా లోక్‌సత్తా చేస్తున్న పోరాటానికి క్రమక్రమంగా ఫలితాలు కన్పిస్తున్నాయని తెలిపారు. రెండు మూడు నెలల క్రితం అసాధ్యం అనుకున్న మార్పు ఢిల్లీలో ఆప్ సాధించిన గెలుపుతో సాధ్యమేనని రుజువైందన్నారు. ◆

# అవినీతి నిరోధక చట్టంలో సమూల మార్పులు

## పార్లమెంటరీ సంఘానికి సూచించిన జేపీ బృందం

సర్వాంతర్యామిగా మారిన అవినీతిని సమర్థవంతంగా నిర్మూలించే దిశగా అవినీతి నిరోధక చట్టానికి లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రజాస్వామ్య సంస్కరణల పీఠం ప్రధాన కార్యదర్శి డా॥ జయప్రకాష్ నారాయణ్, మరో తొమ్మిది మంది లోక్‌సత్తా పార్టీ నేతలు న్యూఢిల్లీలో పార్లమెంటరీ సంఘానికి సమూల సవరణల్ని సూచించారు.

నిర్ణీత కాలవ్యవధిలోనే న్యాయం జరిగేందుకు, రోజువారీ విచారణకు చట్టంలో పకడ్బందీ ఏర్పాట్లు ఉండాలని అవినీతి నిరోధక చట్ట సవరణ బిల్లును రూపొందించేందుకు కసరత్తు చేస్తున్న కమిటీకి వారు తెలిపారు.

భారత రాజ్యాంగానికి పూర్తి విరుద్ధంగా వ్యవహరించటం, ఇతరులకు సహాయం లేదా హాని చేయటానికి అధికార దుర్వినియోగానికి పాల్పడటం, న్యాయాన్ని అడ్డుకోవటం, వ్యక్తిగత లాభం పొందకపోయినా ప్రజా వనరుల్ని దుర్వినియోగం చేస్తూ పందేరం చేయటాన్ని కూడా అవినీతిగానే భావించేలా అవినీతి నిర్వచనాన్ని విస్తృతం చేయాలని జేపీ కోరారు.

గతిలేక బలవంతంగా లంచం ఇవ్వటానికి, లాలూచీ పడి అవినీతికి పాల్పడటానికి మధ్య స్పష్టమైన తేడా ఉండేలా చూడాలని జేపీ సూచించారు. బలవంతపు అవినీతిలో, తనకు ఒక హక్కుగా జరగాల్సిన పనికి కూడా లంచం ఇవ్వాల్సి ఉంటుంది. లాలూచీ అవినీతి విషయానికొస్తే, 2-జీ స్పెక్ట్రం, బొగ్గు గనుల విషయంలోలాగా లంచం ఇచ్చేవారు, పుచ్చుకునేవారు ఇద్దరూ కలిసి సమాజాన్ని దోచుకుంటుంటారు.

లాలూచీ అవినీతి కేసులలో, నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిన భారం నిందితుడి మీదే ఉండాలని జేపీ అన్నారు. నేరం రుజువైతే, దీర్ఘకాల జైలు శిక్షతోపాటు ఆస్తులన్నిటినీ జప్తుచేయాలన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన బరాక్ ఒబామాకు వారసుడిగా అమెరికా సెనేట్‌కు నామినేట్ చేయటానికి ఎన్నికల నిధులివ్వాలని అడిగిన ఇల్లినాయిస్ గవర్నర్ రాడ్ బ్లగోజెవిక్‌ను పదవి నుంచి తొలగించటంతోపాటు 14 ఏళ్లు జైలు శిక్ష విధించిన ఉదంతాన్ని ఈ సందర్భంగా జేపీ వివరించారు.

న్యాయ కమిషన్ 166వ నివేదికను అనుసరించి ఆస్తుల జప్తునకు కఠిన నిబంధనలు ముసాయిదా బిల్లులో చేర్చాలని జేపీ స్పష్టంచేశారు.

అవినీతి లేదా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులలో ప్రభుత్వ ముందస్తు అనుమతి అవసరం లేకుండానే స్వయంచాలక ప్రాసిక్యూషన్ ఉండాలని జేపీ అన్నారు. ఇతర కేసులలో ప్రాసిక్యూషన్‌ను విజిలెన్స్ కమిషన్ లేదా కేబినెట్ కార్యదర్శి స్థాయి అధికారి పరిధిలో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. ఇటువంటి ప్రక్రియ వల్ల రాజకీయ జోక్యానికి ఆస్కారముండదన్నారు. ప్రాసిక్యూషన్‌కి నిర్దిష్ట కాలపరిమితిలోగా అనుమతి ఇవ్వకపోతే, అనుమతి ఇచ్చినట్లే భావించాలన్నారు.

లంచం ఇచ్చిన వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత అవినీతి నిరోధక చట్టంలో ఉన్న సెక్షన్‌ని తొలగించటాన్ని జేపీ వ్యతిరేకించారు. లంచం ఇచ్చేవారికి తగిన రక్షణ కల్పించకపోతే, అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు ఇవ్వటానికి ఎవరూ ముందుకు రారని, అవినీతి యధేచ్ఛగా కొనసాగుతూనే ఉంటుందని అన్నారు.

అన్ని రకాల ప్రకృతి వనరుల కేటాయింపులూ వేలం పాటల ద్వారానే పారదర్శకంగా జరగాలని జేపీ కోరారు. వేలంలో బిడ్‌ను దక్కించుకున్న వారు మార్కెట్ పరిస్థితుల వల్ల అసాధారణ లాభాల్ని ఆర్జిస్తే, బ్రిటన్‌లోలాగా 'విండ్‌ఫాల్ ప్రాఫిట్స్' (అనూహ్య లాభాల) పన్ను విధించే అధికారం ప్రభుత్వానికి ఉండాలని జయప్రకాష్ నారాయణ్ కోరారు. ◆

**జనవరి 30 : నియోజకవర్గ కేంద్రాలలో ప్రజా సమస్యలపై సామూహిక సత్యాగ్రహం**

# విభజన ఆగాలన్నదే తెరాస కోరిక

తెలంగాణ రావడం తెరాసకు అసలు ఇష్టమే లేదని, రాష్ట్రం విడిపోకుండా ఉండి.. తెలంగాణవాదం ఉన్నంతకాలమే తమ ఖజానా నిండుతుందని ఆ పార్టీ అనుకుంటోందని లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ ధ్వజమెత్తారు. 'లోక్‌సత్తా, ఏక్‌సత్తా, జోక్‌సత్తా అని మాపై విమర్శలు చేస్తున్నారు. వారికి సంఖ్యాబలం ఉండి సభలో ఏం పొడిచారు? స్వార్థ రాజకీయం కోసం చర్చ తెచ్చి తెలుగు ప్రజలను విడగొడుతున్నారు. వీళ్లా నన్ను విమర్శించేది? సూర్యుడిపై ఉమ్మేస్తే అది వారి ముఖం మీదే పడుతుంది' అని తెరాసను హెచ్చరించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైతే తమను ఎవరూ పట్టించుకోరని, ఓట్లు, సీట్లను కాంగ్రెస్ కొల్లగొడుతుందని, అందుకే ఏదో ఒక రూపంలో విభజన ఆగితే మంచిదని తెరాస నేతలు భావిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా కూడలిలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటును కోరుకుంటున్నది తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, వైకాపా మాత్రమేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ వస్తే తమ పార్టీ బలపడి తమకు కొన్ని సీట్లు వస్తాయని కాంగ్రెస్‌వారు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకుంటున్నారని, మరోపక్క వైకాపా వారికి విభజన అనివార్యమని, వారికి విభజన కచ్చితంగా జరిగిపోవాలని, అప్పుడే సమైక్యాంధ్ర పేరుతో అక్కడ (సీమాంధ్రలో) ఓట్లు దండుకోవాలని వారి ఆలోచన అని ఆరోపించారు. తెదేపాకు ఒక వ్యూహమంటూ ఉందా? అసలు ఆ పార్టీకి ప్రజల పట్ల ఏమైనా ఆలోచన ఉందా? అని మండిపడ్డారు. ఎక్కడ వైకాపాకు సీమాంధ్రలో ఆదరణ వస్తుందో, తాము వెనకబడిపోతామోనన్న ఆతృతతో పోటీపడుతున్నారని విమర్శించారు. ఓట్లు, సీట్ల చుట్టే రాజకీయమంతా తిరుగుతున్నందు వల్లే అరాచకం రాజ్యమేలుతోందని జేపీ పేర్కొన్నారు. ఎన్నికల్లో మళ్లీ సీట్లు వస్తే చాలన్నట్లుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, తెలుగు గడ్డను మరో బంగ్లా, పాక్‌గా మారుస్తారా? అని ధ్వజమెత్తారు. ◆

# మాటే సమైక్యం... కోరిక విభజనే

- వైకాపా తీరుపై లోక్‌సత్తా అధినేత జేపీ ధ్వజం

వైకాపా పైకి సమైక్యవాదం వినిపిస్తున్నప్పటికీ లోపల రాష్ట్ర విభజనను కోరుకుంటోందని లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ్ ధ్వజమెత్తారు. ఒక ప్రాంతంలో పార్టీ ఉనికి లేకపోవడంతో ఆ ప్రాంతానికి వైకాపా చెల్లుచీటి ఇచ్చిందన్నారు. మరో ప్రాంతంలో సీట్లు, అధికారమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. 23వ తేదీ వరకు సభ నడవకుండా ఆపితే, చర్చ జరగకపోతే కేంద్రప్రభుత్వం రాష్ట్ర విభజనపై ఇష్టం వచ్చినట్లు వ్యవహరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పదేపదే వాయిదాలతో శాసనసభ విలువైన సమయం వృథా అవుతోందని, ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్‌లో జేపీ మాట్లాడుతూ వైకాపా తీరుపై విమర్శలు గుప్పించారు. ఆర్టికల్-3 ప్రకారం రాష్ట్రాన్ని విభజించవచ్చని చెప్పింది ఆ పార్టీయేనని అన్నారు. "వైఖరి సమైక్యం అంటున్నారు. అభిప్రాయాలు చెప్పకుండా, సభలో మెజార్టీ సభ్యులు బిల్లును తిరస్కరించకుండా మూడు ప్రాంతాలకు ఏ రకంగా న్యాయం చేస్తారు?" అని వైకాపాను నిలదీశారు. విభజన బిల్లుపై మీ అభిప్రాయాల్ని సభలో కాకుండా వీధుల్లో, బంద్‌లతో చెబుతారా? శాసనసభ కాకుండా మరో వేదిక వుందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాజకీయ సంక్షోభానికి కొందరు వ్యక్తులు, కొన్ని పార్టీల అధికారదాహమే కారణమని విమర్శించారు. "తెలంగాణలో ఓట్లతో అధికారం పొందేందుకు నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలంగాణవాదాన్ని రేకెత్తించారు. ఆ తర్వాత చంద్రబాబు కూడా తెరాసతో పొత్తు పెట్టుకున్నారు" అని విమర్శించారు.

రెండు రకాలుగా చర్చ : రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లోనూ భావోద్వేగాలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో సమగ్ర, సామరస్య పరిష్కారం కోసం శాసనసభలో చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. విభజన బిల్లును సమర్థించడం, తిరస్కరించడంపై స్థూలంగా చర్చ జరగాలని.. ఆ తర్వాత అంశాలవారీగా, సవరణలపై చర్చ జరగాలని జేపీ అన్నారు. ఇప్పటికైనా పార్టీలు ఓట్ల రాజకీయాన్ని పక్కనపెట్టాలని సూచించారు. ◆

# వికటిస్తున్న జగన్ సమైక్య ముసుగు

- డి.వి.వి.యస్.వర్మ

జగన్ సమైక్య రాష్ట్రం అన్న నినాదాన్ని ఎందుకు నెత్తికెత్తుకున్నారు? దీనిని కొంత లోతుగా పరిశీలిస్తేనే అసలు అంతరార్థం బైట పడుతుంది. మొదటిది ఆయన జైలు నుండి విడుదల కావడం వెనక కుమ్మక్కు రాజకీయం వుందని లోకం కోడై కూస్తున్నది. తెలంగాణాలో టి.ఆర్.ఎస్, సీమాంధ్రలో జగన్‌తో మంతనాల తర్వాతే కేంద్రం రాష్ట్ర విభజన ప్రక్రియను వేగవంతం చేసిందన్న భావన చాలా వర్గాలలో నాటుకుంది. తెలుగు ప్రజల మధ్య ప్రాంతీయ భావోద్వేగాలు రెచ్చగొట్టే ఇద్దరు నేతలతో కాంగ్రెస్ పెద్దలు తమ ఎన్నికల పబ్బం గడుపుకునే ప్రయత్నంగా దీనిని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అందుకు అనుగుణంగానే జగన్ చర్యలు, కాంగ్రెస్ అధిష్టానం మాటలు కనిపిస్తున్నాయి. విభజన జరిగితే సమన్యాయం జరగాలన్న నినాదాన్ని జగన్ పార్టీ వదులుకుంది. ఆ పార్టీ నేతలు సోనియాపై విమర్శలు కురిపిస్తున్నా ఢిల్లీ కాంగ్రెస్ నేతలు మాత్రం జగన్ తమ వాడేనని పదేపదే ప్రకటిస్తున్నారు. ఈ కుమ్మక్కులో భాగంగానే జగన్ పార్టీ తెలంగాణాలో బోర్డు తిప్పేసింది. సీమాంధ్ర ప్రాంతీయ పార్టీగా పరిమితం కావడానికి సిద్ధపడింది.

ఇక రెండవది. అసలు విభజనకు బీజం వేసింది 1999లో దివంగత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అన్న అంశం ఇప్పుడు బలంగా వెలుగులోకి వచ్చింది. 2004లో ఆయన అధికారం కోసం తెరాసతో చేసుకున్న ఒప్పందం వల్లనే ఆ పార్టీ కేంద్ర నాయకత్వం దానిని తమ కనీస ఉమ్మడి కార్యక్రమంలో చేర్చడం, రాష్ట్రపతి ప్రసంగంలో చోటు కల్పించడం జరిగి పోయాయి. ఇదంతా రాజశేఖర్‌రెడ్డి వేసిన బీజం వృక్షం అయిన తీరును స్పష్టం చేస్తున్నది. అందుకే ఈ విషయాన్ని ఎవరు ప్రస్తావించినా జగన్ పార్టీ ఇరుకునపడి ఎదురుదాడి చేస్తున్నది.

మూడవది ఇంత జరిగిన తర్వాత రాష్ట్రం సమైక్యంగా వుంటే జగన్ పార్టీకి వచ్చే లాభం ఏమీ కనిపించడం లేదు. సమైక్య రాష్ట్రంలో ఆ పార్టీకి అధికారం వచ్చే అవకాశం లేదు. విభజన జరిగితేనే సమైక్యం ముసుగు కనీసం సీమాంధ్ర ప్రాంతంలో తమకు అధికారం కట్టబెడుతుందన్న ధీమా వారికుండటం సహజం. ఈ అన్నింటివల్లా పైకి సమైక్యం లోపల విభజన అన్నది జగన్ పార్టీ లక్ష్యంగా కనిపిస్తున్నది.

జగన్ పార్టీ సమైక్య నినాదం వెనక ఢిల్లీ నేతల కుమ్మక్కు కీలకంగా కనిపిస్తున్నది. ఈ గుట్టు రట్టు అయితే సమైక్యాంధ్ర నినాద ఫలితం జగన్‌కు దూరం కాక తప్పదు.

ఈ అంశాన్ని పక్కనపెడితే జగన్‌కు ఒక తీవ్రమైన ప్రతికూల అంశం, మరొక అనుకూల అంశం వున్నాయి. వీటి ప్రభావాల మీదే జగన్ రాజకీయ భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. ఈ రెండు అంశాలు రాజన్న రాజ్యం చుట్టూ అల్లుకుని వున్నవే.

ఐదేళ్ల రాజశేఖర్‌రెడ్డి పాలనలో జరిగినంత స్వప్రయోజన అవినీతి మరే రాష్ట్రంలోనూ ఇంతవరకు జరిగి వుండదు. జలయజ్ఞం పేరుతో కాంట్రాక్టులలో అవినీతి, గనుల పేరుతో దోపిడీ, సెజ్‌ల ముసుగులో భూదందాలు, ఇలా ప్రతిచోట అవినీతి, ప్రతిచోట అక్రమార్జన తాండవించింది. ఇందులో లబ్ధిపొందిన అధికారులు, మంత్రులు, పారిశ్రామికవేత్తలదీ ఒక వంతు అయితే అత్యధిక శాతం కూడబెట్టుకున్నది జగన్ అనేది ఆయనపై మోపిన అభియోగాల సారాంశంగా వుంది. ఈ ఐదేళ్ల కాలంలోనే జగన్ అత్యధిక సంపదగల పార్లమెంటు సభ్యుడు కాగలిగాడు. ఈ కేసులలో పారిశ్రామికవేత్తలు, ఐ.ఎ.ఎస్ లు, మంత్రులు ఇరుక్కున్నారు. జైళ్ల పాలయ్యారు. సరిగ్గా ఉప ఎన్నికలకు ముందు జగన్ అరెస్టు ప్రజల్లో అనుమానాలకు తావిచ్చింది. అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారన్న భావనకు, వేధిస్తున్నారన్న తలంపుకు తావిచ్చింది. అది ఎన్నికల్లో జగన్‌కు అనుకూలించింది. ఆ తర్వాత ఒక్కొక్క కేసు వివరాలు బైటకొచ్చాయి. ఆస్తుల జప్తులు ప్రారంభం అయ్యాయి. 16 నెలలపాటు జగన్ జైలు పాలయ్యారు. ఇప్పుడు ప్రజలు వాస్తవాలను బేరీజు వేసుకోవడానికి తగిన సమాచారం,

సమయం అందుబాటులోకి వచ్చింది. అందుచేత అవినీతిని ప్రజలు పట్టించుకోవడం లేదు అన్నది రాబోయే ఎన్నికలలోనే తేలాల్సిన అంశంగా మిగిలి వుంది. జగన్ జైలు నుండి వచ్చిన తర్వాత ఆ పార్టీ ప్రభావం తగ్గుముఖం పట్టిందని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ అవినీతి భాగోతాన్ని కప్పిపెట్టుకోవడానికి ప్రాంతీయ సెంటిమెంటు ఆ పార్టీకి ఒక గొప్ప అవకాశంగా భావించారు. ఈ సెంటిమెంటు వరదలో అటు కుమ్మక్కు రాజకీయం, ఇటు అవినీతి రాజకీయం మరుగున పడెయ్యవచ్చునన్నదే వారి భావనగా కనిపిస్తున్నది.

ఇక రాజన్న పాలనలోని రెండవ అంశం. వివిధ వర్గాల ప్రజలని ఆకట్టుకోవడానికి చేపట్టిన సంక్షేమ పథకాలు. ఈ పథకాలలో కొత్తదనం పెద్దగా లేదు. కాని కొంతమందికి ఇచ్చి, మరికొందరిలో వ్యతిరేకత తెచ్చుకునే పద్ధతికి ఆయన స్వస్తి చెప్పారు. అందరికీ సంతృప్త స్థాయిలో సంపూర్ణంగా అర్హులందరికి అందించే పద్ధతిని అనుసరించారు. రేషన్ కార్డులు, ఇళ్లు, పెన్షన్లు, పావలా వడ్డీలు, కులప్రాతిపదికన కార్పొరేషన్లు, ముస్లిం రిజర్వేషన్లు, ఫీజు రియంబర్స్‌మెంట్లు, ఇలా తలా పిడికెడు ప్రభుత్వ సొమ్ము అందే ఏర్పాటు చేశారు. ఇంతచేసిన తర్వాత కూడా ఆయన కేవలం 156 సీట్లతో అధికారాన్ని నిలబెట్టుకో గలిగారు. కాని ఓట్ల వర్షం కురిపించుకోలేక పోయారు. రాజశేఖర్‌రెడ్డి మరణించిన తీరు, రెండురోజుల పాటు కొనసాగిన ఉత్కంఠ ఇవన్నీ రాష్ట్ర ప్రజలందరిలో ప్రత్యేకించి ఈ లబ్ధిదారులలో ఆయనతో మమేకమయ్యే ఒక మానసిక స్థితిని, సెంటి మెంటును తీవ్రస్థాయిలో కలిగించింది. ఆయన మరణం తర్వాత రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వం ప్రజలలో ఎలాంటి ప్రభావాన్ని లేదా కొత్త ఆశల్ని చిగురింపజేయలేకపోయింది. ఈ నేపథ్యంలో జగన్ చేపట్టిన ఓదార్పు యాత్ర ఆయనకు రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ విధానాల వారసత్వాన్ని చేజిక్కించుకునేలా చేసింది.

ఉపఎన్నికల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపించింది. గెలిచే పక్షానికి చేరేవాళ్లు కోకొల్లలు కావడంతో జగన్ ఒక బలమైన రాజకీయ శక్తి కాగలిగారు. కాని పంచాయితీ ఎన్నికల నాటికి ఆ ప్రభావం బాగా తగ్గుముఖం పట్టింది. కాంగ్రెస్, టి.డి.పిలు బాగా పుంజుకున్నాయి. జగన్ పార్టీని మూడో స్థానానికి వారు నెట్టగలిగారు. కాని తర్వాత ప్రారంభమైన రాష్ట్ర విభజన ప్రక్రియతో సీమాంధ్రలో కాంగ్రెస్ డీలా పడింది. జగన్ మళ్లీ ముందుకు రావడానికి అవకాశం చిక్కింది.

ఇప్పుడు జగన్ ఎంత సమైక్యం ముసుగు తగిలించుకున్నా రాజన్న రాజ్యానికి మించిన జనాకర్షణ పథకాలు ప్రకటించక తప్పనిస్థితిలో వున్నారు. గత పథకాలను అమలు చెయ్యడమే కాకుండా మెరుగుపరుస్తామని జగన్ ప్రకటిస్తున్నారు.

రాజశేఖర్‌రెడ్డి ఉన్నత విద్యలో ఫీజు రియంబర్స్‌మెంట్ ప్రవేశపెడితే "వై.యస్.ఆర్ అమ్మబడి" పథకం ద్వారా పిల్లల్ని బడికి పంపించే తల్లికి నెలనెలా 10వ తరగతి వరకు రూ. 500, 10 నుండి 12వ తరగతి వరకు రూ. 700, డిగ్రీ, పి.జి. పిల్లలకు రూ. 1000 ప్రతినెలా అందిస్తామని ప్రకటించారు. వృద్ధాప్య పింఛన్లను 700 రూపాయలకి పెంచుతామని, వికలాంగులకు 1000 రూపాయలు పెన్షన్ పథకం ప్రకటించారు. తండ్రి ప్రభుత్వ భూములు పంచుతామని ప్రకటిస్తే, జగన్ రాష్ట్రంలో భూమి లేని కూలీలందరికీ ఒక ఎకరాం భూమిని సాగుకు అనుకూలంగా తయారు చేసి ఇస్తామంటున్నారు. 3000 కోట్ల రూపాయలతో రైతునిధిని, 50 లక్షల చదరపు మీటర్ల గోదాముల నిర్మాణం, 3 లక్షల వరకు రైతులకు పావలా వడ్డీ రుణాలను ప్రకటించారు. ఏటా 10 లక్షల ఇళ్లు ఇతర పేదలకు మరికొన్ని వరాలను ప్రకటిస్తున్నారు. జగన్ ఇచ్చే వరాలకు రాష్ట్ర బడ్జెట్‌కు ఎలాంటి పొంతనా కనిపించడం లేదు. ఇలా తనవైపు ఆకర్షితులైన ప్రజల్ని నిలబెట్టుకోడానికి వాగ్దానాలు కురిపిస్తున్నారు. అవే తనను గట్టెక్కిస్తాయని భావిస్తున్నారు.

ఉచితాల ప్రకటనలో వై.కా.పాతో తెదేపా, కాంగ్రెస్‌లు పోటీ పడుతున్నాయి. ఈ గోదాలో విశ్వసనీయత మొగ్గు వైకాపాకి ఇంతవరకూ వుంది. అదే జగన్‌కు లాభించే అంశం.

కాని దేశంలో పరిణామాలు త్వరితగతిన మారుతున్నాయి. రాష్ట్ర ప్రజల ఆలోచనల్లోనూ అది కనిపిస్తున్నది. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు దేశానికి కొత్త దిశను చూపిస్తున్నాయి. రాయితీలతో బతుకు రాజకీయం చేసేవారిని ఆదరించడం తగ్గింది. ఎదిగే అవకాశాల వైపు మొగ్గు పెరిగింది. మంచి పరిపాలన కోసం కొత్త రాజకీయం కోసం ఓటు వేస్తున్నారు. ఇలాంటి రాజకీయంతో ఎదుర్కొంటే జగన్ ఓటమి తథ్యం అవుతుంది. ◆

# వరాల ఊబిలో మరోసారి బాబు

- డి.వి.వి.యస్.వర్మ

చంద్రబాబు తనకి ఇదే చివరి ఎన్నిక అని భావిస్తున్నట్లుంది. నిలదొక్కుకోవడమో నిండా మునిగిపోవడమో ఈ ఎన్నికలలో తేల్చుకోనున్నట్లు కనిపిస్తున్నారు. అందుకే ఆయన కాలుకాలిన పిల్లిలా తిరుగుతున్నారు. స్థిమితం లేని రాజకీయం ఆయనను నీడలా వెంటాడుతున్నది.

2009 ఎన్నికలలో ఆయన తెరాసతో చేసుకున్న ఎన్నికల ఒప్పందం ఇప్పుడు గుదిబండ అయింది. ఏ రంగంలో అయినా ఒకసారి చేసిన తప్పుకి ఎక్కడో ఒకచోట మూల్యం చెల్లించుకోక తప్పదు. ఆయననిప్పుడు ఏ ప్రాంత ప్రజలు విశ్వసించని స్థితిలో పడ్డారు. రాష్ట్ర సంక్షోభంలో ముద్దాయిలుగా నిలబడ్డవారు ఎన్నటికీ పరిష్కర్తలు కాలేరు. ఇది కాంగ్రెస్‌కీ, వైకాపాకి కూడా వర్తిస్తుంది. అందుకే ప్రధాన ప్రతిపక్షంగా వున్నా, తగిన సంఖ్యాబలం వున్నా నైతికంగా పెద్ద మనిషిలా, రాజనీతిజ్ఞుడిలా వ్యవహరించలేక పోతున్నారు. అయినా చంద్రబాబు నుండి రాజనీతిజ్ఞతను ఆశించడమే పొరపాటు అవుతుంది. ఆయనదెప్పుడూ హ్రస్వ దృష్టే. విజన్ 2020 గురించి ఎంత మాట్లాడినా ఆయనను నడిపించేది కేవలం ఎన్నికలు, సీట్లు, గెలుపు తప్ప మరొకటి కాదు. 2009 అయినా, 2014 అయినా ఇంతకుమించిన ఆలోచన మనకి కనపడదు. అందుకే ఎన్నికలలో గెలవడానికి ఆయన ఎలాంటి వాగ్దానాలు చెయ్యడానికైనా సిద్ధపడతారు. 2009లో తెరాసతో పొత్తు అందులో భాగం మాత్రమే. ఎన్నికల్లో గెలిస్తే చాలు దాని పర్యవసానాలు ఎలా వున్నా ఆ పార్టీకి అనవసరం అన్న ధోరణే దీనికి కారణం.

ఇక చంద్రబాబు రాజకీయంలో మరో కోణం ఎన్నికలలో గెలవడానికి వాగ్దానాల వర్షం కురిపిస్తారు. గత ఎన్నికల్లో ఆయన చేసిన వాగ్దానాలలో మచ్చుకి రెండింటిని చూద్దాం. ఒకటి నగదు బదిలీ పథకం. సూత్రరీత్యా కొన్ని సందర్భాలలో ఇది అవసరం. కాని ఆయన వాగ్దానం చేసిన తీరు అపహాస్యం పాలైంది. ప్రతి కుటుంబానికి రూ. 1000 నుండి 2000 వరకు నగదును ఎటియం కార్డులతో బదిలీ చేస్తామని విస్తృతంగా ప్రచారం చేశారు. ఇది ఓట్ల వర్షం కురిపిస్తుందని భావించారు. ఈ పథకంతో పాటే వారసుడు లోకేష్‌ను కూడా ఓటర్లకు పరిచయం చెయ్యడానికి ఆయనే ఈ పథక రచయితగా ప్రచారంలో పెట్టారు. అలాగే మరొకటి "పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు" పొరుగు రాష్ట్రాలలో వున్న కలర్ టీవీ నినాదాన్ని ఆయన అంది పుచ్చుకున్నారు. అయినా పరాజయం పాలయ్యారు. అంతసొమ్ము ఎక్కడ నుండి తెస్తారన్న దానికి ఆయన దగ్గర సమాధానం లేదు. "అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు" ప్రభుత్వ సొమ్మును ఓట్ల కోసం దానం చెయ్యడాన్ని చాలామంది వ్యతిరేకిస్తున్నారు. పైగా 2009లో అవసరమని భావించిన ఈ వాగ్దానాలను ఆయన ఇప్పుడు గాలికి వదిలేశారు. ఇప్పటి సరికొత్త వాగ్దాన పరంపరలో నగదు బదిలీల మాట లేదు. కలర్ టీవీల ఊసు లేదు. తనను తానే విస్మరించుకున్న వారిని ప్రజలు విశ్వసించడం జరిగిన దాఖలాలు ఎక్కడా లేవు.

ఇక 2014 ఎన్నికల్లో అమీతుమీ తేల్చుకోడానికి ఆయన కొత్త వరాలను కురిపిస్తున్నారు. ఒక పక్క రాష్ట్ర విభజన సమస్య ఆయనకు కొరకరానీ కొయ్యగానే వుంది. మరొక పక్క విశ్వసనీయత లేకపోవడం కొనసాగుతూనే వుంది. అయినా పట్టు విడువని విక్రమార్కునిలాగా, అధికారం తన గుప్పెట్లోకి వచ్చినట్లే తొలి సంతకం, మలి సంతకాలను వల్లె వేస్తున్నారు. ఆయన ఇస్తున్న వరాలే ఆయన పట్ల మరింత అవిశ్వాసాన్ని కలిగిస్తున్నాయన్న అంశాన్ని ఆయన విస్మరిస్తున్నారు.

ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసే నిర్దిష్ట విధానాలను, పథకాలను ప్రకటించడంలో తప్పులేదు. అవి ప్రజల జీవన స్థితిని మార్చేవి కావాలి. ఆర్థికాభివృద్ధికి దోహదం చేసేవి, స్వతంత్ర జీవనానికి బాటలు వేసేవి కావాలి పేదరికాన్ని నిర్మూలించేవి అందరికీ ఉపాధి, ఆత్మగౌరవంతో బతుకునిచ్చేవి కావాలి. అంతేకాని, ఓట్ల కోసం జనాకర్షణ ధ్యేయం కాకూడదు. సరిగ్గా ఇక్కడే చంద్రబాబు పప్పులో కాలేస్తున్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాళా తీయించే పథకాలను ప్రకటిస్తున్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను పక్కనపెట్టి తాత్కాలిక తాయిలాల

మీద దృష్టి పెడుతున్నారు. అలవిగాని పథకాలను ప్రకటించి అవిశ్వాసాన్ని పెంచుకుంటున్నారు.

యు.పి.ఎ ప్రభుత్వం 2009 ఎన్నికలకు ముందు రైతుల రుణమాఫీని ప్రకటించింది. 70 వేల కోట్లు దాని కోసం వెచ్చించింది. అయినా రైతుల పరిస్థితి ఏమాత్రం మెరుగు పడలేదు. ఆత్మహత్యలు ఆగలేదు. అప్పుల భారం మళ్లీ అదే స్థాయికి చేరింది. వ్యవసాయాన్ని లాభసాటి చెయ్యకుండా ఇలాంటి చిట్కాలతో రైతుల సమస్యలు పరిష్కారం కావు. దీని మీద చంద్రబాబు దృష్టి పెట్టింది లేదు. అక్కడ అవసరమైన విధానాలు ఆ పార్టీకి లేవు. కాని ఇప్పుడు రైతులకు మరోసారి రుణమాఫీ అంటున్నారు. పైగా రుణాలు చెల్లించకండి అని పిలుపు నిస్తున్నారు. దీనికి తోడు డ్వాక్రా మహిళల రుణమాఫీని ప్రకటించారు. దానిని స్త్రీ నిధిగా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఆయన స్త్రీ నిధిగా ఇస్తున్నది హెరిటేజ్ నిధులా? ప్రజల సొమ్మునా? ఇలా ఆయన ప్రకటించిన రుణమాఫీలన్నీ కలిపితే 50 వేల కోట్ల రూపాయలకు పైనే చేరుతుంది.

ఒకపక్క పి.ఆర్.సి. చర్చలు నడుస్తున్నాయి. ఐ.ఆర్ ప్రకటన కూడా జరిగింది. చంద్రబాబు కొత్తగా కేంద్రప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ఉద్యోగులకు జీతభత్యాలిస్తామంటున్నారు. మామూలుగానే 15 వేల కోట్ల భారం అయితే చంద్రబాబు దానిని అదనంగా 20 వేల కోట్లకు దాటిస్తున్నారు.

ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేని వాళ్లు చేసే ఉపాయం నిరుద్యోగ భృతి. అదే చంద్రబాబు నినాదం. నెలకు రూ. 1000 నుండి 2000 వరకు భృతిని ప్రకటించారు. రాష్ట్రంలో దాదాపు 50 లక్షలకు పైగా నిరుద్యోగులున్నారనుకున్నా సంవత్సరానికి దాదాపుగా 8 వేల కోట్ల రూపాయలు అందించాలి. బి.సి. డిక్లరేషన్‌లో ఆ తరగతుల కోసం 10 వేల కోట్లు, కాపులకు 5 వేల కోట్లు, బ్రాహ్మణులకు 500 కోట్లు ఇప్పటికి వెలుగు చూసిన కొన్ని కులాలకు తాయిలాలు, ఇవి కాకుండా ఉచితంగా రేషన్ బియ్యం, 1.75 లక్షల విలువచేసే ఇల్లు, మహాలక్ష్మి పథకం, 10 సిలిండర్ల పంపిణీ ఇలా చంద్రబాబు వాగ్దానాల వరద పారిస్తున్నారు.

ఇది అర్థరహిత ఆర్థిక విన్యాసం. దీనిలో మానవాభివృద్ధి లేదు. ఆర్థిక ప్రగతీ లేదు. స్వావలంబనా లేదు. స్వతంత్ర జీవనమూ లేదు. జనం డబ్బుతో ఓట్ల కొనుగోలు తప్ప మరొకటి లేదు. అమలుకు అలివిగాని వాగ్దానాలు మరింత అవిశ్వాసాన్ని పెంచుతాయి. ఎగతాళి బాబుగా చూసే స్థితి కొని తెచ్చుకుంటున్నారు. చంద్రబాబుకు నిజంగా అధికారం వస్తే రాష్ట్రం ఆర్థికంగా అథోగతి పాలుకావడం ఖాయం.

ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నుండి చంద్రబాబు ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదనేది స్పష్టంగా కనిపిస్తున్నది. ఎన్నికల సందర్భంగా జరిగిన పలు సర్వేలలో జనాకర్షణ పథకాలు, అనుచిత "ఉచితాలు" ప్రజల్ని ఆకట్టుకోవడం లేదని స్పష్టంగా తేలింది. ప్రజలు మరింత చైతన్యాన్ని, లోతైన ఆలోచనల్ని ప్రకటిస్తున్నారు. సుపరిపాలన పట్ల చూపుతున్న మొగ్గు తాయిలాల మీద చూపడం లేదని తేలింది. దానికి అనుగుణంగానే ఫలితాలు వచ్చాయి. ఢిల్లీలో కొత్త రాజకీయానికి పట్టం కట్టారు. కాని పాత రాజకీయ నేతలు మరిన్ని తాయిలాల చుట్టూనే తిరుగుతున్నారు. ఇలా తిరిగేవాళ్లని ప్రజలు విశ్వసించడం లేదు. ఎన్నికల్లో విజయాలను కట్టబెట్టడం లేదు. చంద్రబాబు ఓటమి మార్గాన్నే మరోసారి ఎంచుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. ◆

# జనవరి 30 : గాంధీ వర్ధంతి

## నియోజకవర్గ కేంద్రాలలో సామూహిక సత్యాగ్రహాలు

- బెల్టుషాపులను పూర్తిగా తొలగించాలి - మద్యం బాధిత కుటుంబాలకు భరోసా పథకం ప్రకటించాలి
- తాగునీటి కాలుష్యాన్ని అరికట్టాలి - శుద్ధిచేసిన మంచినీరు అందించాలి
- రాజీవ్ యువకిరణాల దగా ఆపండి - యువతకు ఉపాధి, నైపుణ్యాలకు హామీ ఇవ్వండి

**ప్రజా సమస్యలపై సామూహిక సత్యాగ్రహాలను జయప్రదం చెయ్యండి**

# అవినీతికి అడ్డుకట్ట వేసే ఆర్థిక విధానాలు అవసరం

- అర్జున్ పార్థసారథి

అవినీతి వ్యతిరేక నినాదం మీద ఆధారపడిన ఒక రాజకీయ పార్టీకి, మొట్టమొదట దానికి దన్నుగా నిలబడే బలమైన ఆర్థిక విధానం వుండాలి. అలాంటి మౌలికమైన ఆర్థిక విధానాలు లేకుండా సాగించే అవినీతి వ్యతిరేక పోరాటాలు అవినీతి పునాదుల్ని తొలగించడానికి దోహదపడవు. అలాంటి పోరాటం వ్యాధి మీద చేసేది కాకుండా వ్యాధి చిహ్నాల మీద చేసేది మాత్రమే అవుతుంది. ఇలాంటి ఉపశమన చర్యలు దీర్ఘకాలంలో వృధా ప్రయత్నాలుగానే మిగిలిపోతాయి.

లోక్‌పాల్ కోసం అన్నాహజారే ఉద్యమించారు. ఆ బిల్లు పాస్ కావడం అనే ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. అలాగే ఒక ఏడాది కాలంలోనే ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించడం కూడా ఒక గొప్ప విజయమే. ఒక పక్క అవినీతి వ్యతిరేక నినాదాలు తారాస్థాయిలో మార్మోగుతున్నా అర్థవంతమైన ఆర్థిక విధానాల ద్వారా అవినీతి మీద సాగించాల్సిన పోరాటానికి గట్టి ప్రయత్నాలు జరగడం లేదు. ఎందుకంటే సరైన ఆర్థిక విధానాల ద్వారా ఈ వ్యవస్థ నుండి అవినీతిని తొలగించవచ్చునన్న తర్కం ఆమ్ ఆద్మీ పార్టీకి వంటపట్టలేదు.

అవినీతికి బలమైన విరుగుడు మందుగా సరైన ఆర్థిక విధానాలు ఎందుకు? ఎందుకంటే ప్రభుత్వ వ్యవస్థలో వున్న లైసెన్సింగ్ పద్ధతి అవినీతికి అతి పెద్ద కారణం. అలాగే ప్రభుత్వం అనుసరిస్తున్న లోటు బడ్జెట్ పద్ధతి మరో కారణం. గత ఐదేళ్లలో పదుల వేల కోట్లలో సాగిన అతిపెద్ద స్కాములలో 2జి స్పెక్ట్రమ్, బొగ్గు గనుల కేటాయింపులు వున్నాయి.

టెలికాం స్పెక్ట్రమ్, బొగ్గు నిక్షేపాలు ప్రభుత్వ సంపదలుగా వున్నాయి. వాటిని ప్రయివేటు సంస్థలకు లైసెన్సుల రూపంలో దఖలుపర్చారు. ఈ కుంభకోణాలలోని పెద్ద పెద్ద మొత్తాలను గమనించినప్పుడు ఇందులో రాజకీయవేత్తలు, బ్యూరోక్రేట్లు, వ్యాపారవేత్తలు అందరూ ఇందులో భాగస్వాములుగా వున్నారు. ఆదాయం కోల్పోకుండా ఈ లైసెన్సింగ్‌లో అవినీతిని ప్రభుత్వం ఎలా అరికట్టగలదు? మొత్తం ఈ లైసెన్సింగ్ క్రమాన్ని ప్రయివేటీకరించడం దగ్గర దీనికి సమాధానం లభిస్తుంది. ఒక కంపెనీ తన షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజిలలో అమ్మునట్లుగా ప్రభుత్వం తన లైసెన్సులను అమ్మాలి.

ఇలా చేస్తే లైసెన్సింగ్ పద్ధతిలో ప్రజల పర్యవేక్షణకు వీలు కలుగుతుంది. తగినంత మంది కొనుగోళ్ల ప్రక్రియలో పాల్గొంటారు. లైసెన్సులకు తగిన సరైన ధరను పారదర్శకంగా చేరుకోవడం సాధ్యపడుతుంది.

అలాగే ప్రభుత్వం అనవసరమైన చోట్ల వున్న లైసెన్సు పద్ధతిని రద్దు చెయ్యాలి. ఇది వనరుల సక్రమ వినియోగానికి దారితీస్తుంది. అక్కడ అవినీతిని తొలగించడానికి ఉపయోగపడుతుంది.

దేశంలో కొనసాగుతున్న లోటు బడ్జెట్లకీ, ఈ అవినీతి వ్యవస్థకీ సంబంధం వుంది. ఈ లోటు బడ్జెట్‌కు ప్రధాన కారణం ప్రభుత్వ సబ్సిడీలు. మనదేశంలో జి.డి.పిలో 2 శాతంగా వున్నాయి. నిరంతరాయంగా సాగుతున్న ఈ లోటు బడ్జెట్లతో ప్రభుత్వాలు చెల్లించాల్సిన వడ్డీల భారతం పెరుగుతున్నది. ఆహారధాన్యాలు, ఇంధనం, ఎరువుల సబ్సిడీలు ఇందులో కీలకమైనవి. ఈ సబ్సిడీల నుండి ఆశించిన ఫలితాలు తగిన విధంగా రావడం లేదు. పైగా వీటి పంపిణీ స్థాయిలో అవినీతి పెద్దఎత్తున సాగుతున్నది.

విద్యుత్ సబ్సిడీల వల్ల రాష్ట్ర విద్యుత్ బోర్డులు నష్టాలలో పడుతున్నాయి. వాటికి అప్పులిచ్చిన బ్యాంకులు నష్టాలపాలవుతున్నాయి. విద్యుత్ ఛార్జీలు పెంచితే దొంగతనాలు పెరుగుతున్నాయి. అదే ట్రాన్స్‌మిషన్ నష్టాలుగా ఎదుగుతున్నాయి. ఇది విద్యుత్ ఛార్జీల మరింత పెంపుకు కారణం అవుతున్నాయి. ఈ రూపంలో సబ్సిడీలు కొనసాగినంతకాలం ఈ పరిస్థితిలో మార్పు రాదు.

అలాగే భారత రైల్వేలు, ఎయిర్ ఇండియా సంస్థలు రవాణా ఛార్జీలను సవరిస్తే, వినియోగదారులకు సంతృప్తి నివ్వడంతోపాటు లాభాలలో నడిచే వీలుంది. ఇక్కడ ఉత్పాదకతను పెంచడానికంటే వీటిని ఉద్యోగకల్పన కేంద్రాలుగా భావించడం జరుగుతున్నది.

చెప్పుకుంటుపోతే ఈ జాబితా ఇంకా ఇంకా పెరుగుతుంది. రాజకీయ పార్టీలు తమ ఎన్నికల గెలుపుకోసం జనాకర్షణకి బదులు ఆర్థికాభివృద్ధి అంశాలను ప్రాతిపదిక చేసుకోవలసిన సమయం ఇప్పటికే ఆలస్యం అయింది. ◆

# రాష్ట్రంలో క్షీణించిన వృద్ధిరేటు

- తిరోగమనంలో వ్యవసాయ, పారిశ్రామిక, మైనింగ్ రంగాలు
- ఉద్యమాలు.. రాజకీయ అనిశ్చితి ప్రధాన కారణాలు

ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వ పనితీరు అద్భుతంగా ఉందని, అభివృద్ధిలో దూసుకుపోతోందని, ఇందుకు అవార్డులు వస్తున్నాయంటూ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుండగా, మరో పక్క రాష్ట్ర ప్రభుత్వ లెక్కలు మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధి భారీగా పడిపోయినట్టు అర్థగణాంక శాఖ రూపొందించిన రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి రేట్లు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అర్థసంవత్సరం (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు) రాష్ట్ర స్థూల ఉత్పత్తి లెక్కలను అర్థగణాంక విభాగం రూపొందించింది. గత ఆర్థిక సంవత్సరం ఆరునెలల వృద్ధి రేటు కన్నా ఈ ఆర్థిక సంవత్సరం ఆరునెలల వృద్ధి రేటు బాగా తగ్గిపోయింది. వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో వృద్ధిరేటు గత ఏడాదితో పోల్చి చూస్తే తక్కువగా నమోదైంది. మైనింగ్ రంగం అయితే పూర్తిగా తిరోగమనబాట పట్టింది. మైనింగ్ క్వారీయింగ్ రంగం వృద్ధిరేటు గత ఏడాది 8.93 శాతం ఉండగా ఈ ఏడాది అర్ధ సంవత్సరంలో -15.31 శాతంతో తిరోగమనంలో ఉంది. కరువు ప్రభావం వ్యవసాయ రంగాన్ని కుదేలు చేయగా పారిశ్రామిక ప్రగతిపై రాష్ట్ర విభజన ప్రభావం పడిందని, దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం సుస్థిరంగా లేదని ఎప్పుడూ అనిశ్చితే కొనసాగుతోందని, ఇవన్నీ రాష్ట్ర అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. గత ఏడాది అర్ధ సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి 6.50 శాతం ఉండగా, ఈ ఏడాది అర్ధ సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి 5.56 శాతానికే పరిమితమైంది. నిర్మాణ కార్యకలాపాలు తగ్గిపోవడంతో ఆ రంగం వృద్ధి రేటు కూడా గతేడాదితో పోల్చితే బాగా తగ్గిపోయింది. గతేడాది అర్ధ సంవత్సరంలో వ్యవసాయరంగం వృద్ధి రేటు 8.77 శాతం ఉండగా ఈ ఏడాది అర్ధ సంవత్సరం వృద్ధి రేటు 6.81 శాతానికి పడిపోయింది. అలాగే గత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో పారిశ్రామిక రంగం వృద్ధి రేటు 2.57 శాతం ఉండగా, ఈ ఏడాది ఆరునెలల వృద్ధి రేటు 1.95 శాతానికి పడిపోయింది. సర్వీసు రంగం వృద్ధిరేటు కూడా గతేడాది కన్నా ఈ సంవత్సరంలో తగ్గిపోయింది. గతేడాది సర్వీసు రంగం వృద్ధిరేటు 7.79 శాతం ఉండగా ఈ ఏడాది వృద్ధిరేటు 6.85 శాతానికి పడిపోయింది. వాణిజ్యం, హోటల్స్ అండ్ రెస్టారెంట్స్, రవాణా, స్టోరేజ్, కమ్యూనికేషన్స్ రంగాల వృద్ధిరేటు గతేడాది 6.72 శాతం ఉండగా ఈ సంవత్సరం వృద్ధిరేటు 5.67 శాతానికి తగ్గిపోయింది. ఆర్థిక, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ బిజినెస్, సర్వీసు రంగాల వృద్ధిరేటు గత ఆర్థిక సంవత్సరం 10.22 శాతం ఉండగా ఈ ఏడాది వృద్ధిరేటు 9.03 శాతానికి తగ్గిపోయింది. గత ఆర్థిక సంవత్సరంలో తిరోగమనంలో ఉన్న మాన్యుఫ్యాక్చరింగ్, విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా రంగాలు ఈ ఏడాది కొద్దిగా వృద్ధిలోకి వచ్చాయి. ◆

**రంగాలవారీగా గత ఆర్థిక సంవత్సరం (తొలి 6 నెలలు), ఈ ఏడాది (తొలి 6 నెలలు) వృద్ధిరేటు శాతాలివీ...**

| రంగం | 2012-13 (ఏప్రిల్-సెప్టెంబర్) | 2013-14 (ఏప్రిల్-సెప్టెంబర్) |
|---|---|---|
| వ్యవసాయం | 8.77 శాతం | 6.81 శాతం |
| పారిశ్రామిక | 2.57 శాతం | 1.95 శాతం |
| సర్వీసెస్ | 7.79 శాతం | 6.85 శాతం |
| రాష్ట్ర స్థూల ఉత్పత్తి | 6.50 శాతం | 5.56 శాతం |



లోక్‌సత్తా పార్టీ తరఫున చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి మం॥, నారాయణపురం పంచాయితీ వార్డు సభ్యులుగా **పెద్దేశుగారి నాగరాజు** ఎన్నికయ్యారు.

# అసంఘటిత కార్మికులను ఆదుకోనేదెలా?

- జయప్రకాష్ నారాయణ్

ప్రస్తుతం మనదేశంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో అసంఘటిత రంగంలోని కార్మికులను ఆదుకోవడం ఎలా అన్నది ఒకటి. నేషనల్ శాంపుల్ సర్వే అంచనా ప్రకారం 1999-2000 సంవత్సరంలో అసంఘటిత రంగంలో ఉన్న మొత్తం కార్మికుల సంఖ్య 37కోట్లు. వీరిలో 24కోట్ల మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి రైతులుగాను, దినసరి కూలీలుగాను జీవన సాగిస్తున్నారు. మిగిలిన 13 కోట్ల మందిలో నాలుగు కోట్ల మంది వస్తూత్పత్తి రంగంలోనూ, 3.7కోట్ల మంది వాణిజ్యం, ఇతర రంగాలలోనూ, మిగిలినవారు భవన నిర్మాణ రంగంలోనూ కొనసాగుతున్నారు. భారత్‌లో అసంఘటిత రంగం క్రమేపీ విస్తరిస్తోంది. 1971 నాటికి దేశంలోని మొత్తం కార్మికులలో 89శాతం మంది ఈ రంగంలో ఉంటే 2000 నాటికి అది 93శాతానికి పెరిగింది. ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయ రంగంలో పాత్ర తగ్గి, వస్తూత్పత్తి, సేవల రంగాల వంతు పెరగడంతో వ్యవసాయేతర రంగాలలో ఎక్కువ మంది కార్మికులు ఉండటం సహజం. పారిశ్రామిక, సేవల రంగాలు రాను రాను ఆధునికతను సంతరించుకుంటున్నందున పోటీ మార్కెట్‌లో అధికోత్పత్తి ద్వారా ఎక్కువ లాభాలు సాధించుకునే ధోరణి ప్రబలింది. ఈ కోణంలోని చూస్తే, ఎక్కువ మంది కార్మికులు మెరుగైన వేతనంతో, చక్కటి ఉద్యోగ భద్రతతో సంఘటిత రంగంలో కొనసాగుతూ ఉండాలి. కానీ, భారత్‌లో ధోరణులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. దీనికి మూడు అంశాలను కారణాలుగా చెప్పుకోవచ్చు. మొదటిది- మున్నెప్పుడూ లేనతంగా మహిళలు శ్రామికరంగంలో చేరుతున్నారు. వీరిలో చాలా మందికి సంఘటిత రంగంలో చోటు లభించడం లేదు. రెండవది నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్నంత వేగంగా సంఘటిత రంగంలో ఉద్యోగావకాశాలు పెరగకపోవడం అంతకంతకూ పెరుగుతున్న నిరుద్యోగ సమస్య ఇందుకు కొంతవరకూ కారణమైనప్పటికీ సంపదవృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు కావలసిన ఉద్యోగనైపుణ్యం యువతలో కొరవడటాన్ని అసలు కారణంగా చెప్పుకోవాలి. మాధ్యమిక విద్య ఆపై స్థాయి చదువులు పూర్తి చేసిన వారిలో పట్టణప్రాంత నిరుద్యోగిత రేటు 1999-2000లో 18.3శాతం ఉండగా, సాంకేతిక విద్య అభ్యసించిన వారి నిరుద్యోగిత రేటు మరింత ఎక్కువగా... 24.5శాతం ఉండటం గమనార్హం. నిరుద్యోగులను వయసుల వారీగా విభజించి చూపినప్పుడు అందులో పిన్న వయస్కులలోనే నిరుద్యోగిత ఎక్కువగా కనబడుతోంది. 1999-2000లో పట్టణ ప్రాంత నిరుద్యోగిత రేట్లు- 15-19 వయోవర్గంలో 19శాతం, 20-24 వయోవర్గంలో 18.7శాతం, 25-29 వయోవర్గం వారిలో 10.9శాతంగా ఉన్నాయి. నిరుద్యోగంతో బాధపడుతున్న యువతరం గత్యంతరం లేని పరిస్థితుల్లో సంఘటిత, అసంఘటిత రంగాలలో తక్కువ వేతనాలపై లభించే తాత్కాలిక ఉద్యోగాలతోనైనా సరిపెట్టుకోవలసిన దుస్థితి దాపురించింది.



కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం సదుద్దేశంతో విధానాలు రూపొందించినప్పటికీ అవి సవ్యంగా అమలు కానితీరు అసంఘటిత రంగం అంతకంతకూ విస్తరించడానికి మరో కారణం. ఆర్థిక వ్యవస్థ ఊపందుకుంటేనే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నది తెలిసిన విషయమే. ఏడు శాతం వృద్ధి రేటుతో మన ఆర్థిక వ్యవస్థ ప్రగతి పట్టాలపై సవ్యంగానే పయనిస్తోంది. అయితే, అధిక ఆంక్షలతో కూడిన మార్కెట్ విధానాలవల్ల ఉద్యోగావకాశాలు ఆశించిన స్థాయిలో

పెరగడం లేదు. గడచిన రెండు దశాబ్దాలలో వస్తూత్పత్తి సేవల రంగాలు అపారమైన ప్రగతి సాధించాయి. అయినప్పటికీ సంఘటిత రంగంలో కార్మికుల సంఖ్య పెరిగిన దాఖలాలు అంతగా లేవు. యాజమాన్యాలు తమ వ్యాపారాలను గణనీయంగా విస్తరిస్తున్నా, కొత్తగా కార్మికులను పనిలోకి తీసుకోవడానికి మాత్రం విముఖత వ్యక్తం చేస్తున్నాయి. లైసెన్స్ పర్మిట్‌రాజ్ ద్వారా వ్యాపారులకు సంక్రమించిన గుత్తాధిపత్యానికి తెరపడిన తరువాత చోటు చేసుకున్న పరిణామమిది. ప్రస్తుత పోటీ మార్కెట్‌లో వ్యాపార సంస్థలు నిలదొక్కుకోవడమనేది కత్తిమీద సాములా మారింది. వాణిజ్యానికి గల అడ్డంకులు తొలగిపోయి విశ్వవిపణికి ద్వారాలు తెరచుకున్న నేపథ్యంలో నాణ్యమైన ఉత్పత్తి, సరసమైన ధర, మార్కెటింగ్ సామర్థ్యం- ఈ మూడు అంశాలే వ్యాపార సంస్థల మనుగడకు కొలమానాలుగా మారాయి. క్షణక్షణానికీ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం, వినియోగదారుడికి అభిరుచులలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా ఇవాళ అద్భుతంగా ఉందనుకున్న పరిశ్రమ రేపు కుప్ప కూలిపోయే ప్రమాదం ఎలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో... కావాలంటే ఉత్పత్తిని పెంచుకోవడం లేదా తగ్గించుకోవడం మరీ అవసరమైతే ఇంకో వ్యాపారానికి మళ్లడం వంటి వెసులుబాట్లను యాజమాన్యాలు కోరుకోవడం, అందుకు తగ్గట్టుగా పని చేసే కార్మికులను కావాలనుకోవడం సహజం. సంస్థ బాగా నడుస్తున్నప్పుడు ఉద్యోగంలో చేరిన కార్మికుడు, సదరు సంస్థ నష్టాల్లో పడినప్పుడు యజమానికి భారంగా మారతాడు. అలాంటప్పుడు నష్టాలను తగ్గించుకునేందుకు యాజమాన్యం కసరత్తు మొదలు పెడుతుంది.

## సంక్లిష్ట విధానాలు

మన విధానకర్తలు ఎన్నో ఏళ్లుగా ఉదాత్తమైన ఆశయాలకు కట్టుబడి పనిచేస్తున్నారు. అయితే చాలా సందర్భాలలో వారు సదుద్దేశంతో రూపొందించిన విధానాలు మొదటికే మోసం తెచ్చేలా తయారు కావడమే విచారించదగ్గ విషయం. ఉద్యోగ నియామకాలలో మితిమీరిన ఆంక్షలు, భారీ వేతనాలు, అక్రమాలకు పాల్పడే కార్మికులను తొలగించాలన్నా వీల్లేని విధంగా రూపొందిన చట్టాలు, నష్టాలను భరించలేక సంస్థను మూసివేయాల్సిన పరిస్తితి దాపురించినప్పుడు కార్మికులను తొలగించేందుకు భారీ వ్యయాలను భరించవలసి రావడం వంటివన్నీ యాజమాన్యాలను కలవరానికి గురి చేస్తున్నాయి. దాంతో వీలైనంత వరకూ కార్మికులను నియమించుకోకుండా ఉండేందుకు యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయి. అందువల్ల, కార్మికులను తొలగించే విధానంలో సరళమైన ప్రక్రియ రూపలక్పనపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. అలాగే యాజమాన్యాలకు తమ పనులను ఔట్‌సోర్సింగ్‌కు ఇవ్వడం కాంట్రాక్టు పద్ధతిలో కార్మికులను నియమించుకోవడం వంటి వెసులుబాట్లు కల్పించే విషయాన్నీ ప్రభుత్వాలు పరిశీలనలోకి తీసుకోవాలి.

అమెరికాలో కార్మిక విధానాలు, ఉద్యోగ నియామకాలకు సంబంధించిన నియమ నిబంధనలు ఎంతో సరళంగా ఉంటాయి. దీనివల్ల అధిక శాతం కార్మికులకు ఉద్యోగాలు లభించడమే కాదు. ఎక్కువ పని గంటలు సమకూరుతున్నాయి. అధికోత్పత్తి సాధ్యమవుతోంది. ఐరోపాలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. అక్కడి అనేక దేశాల్లో ఉద్యోగ భద్రత నియామకాలను సంబంధించిన నియమ నిబంధనలు ఎక్కువ. కానీ అమెరికాతో పోలిస్తే అక్కడ నిరుద్యోగిత రేటు దాదాపు రెట్టింపు అధికం. జర్మనీ,ఇటలీ, ఫ్రాన్స్ దేశాల్లో నిరుద్యోగిత రేటు పదిశాతం కంటే ఎక్కువ. "ఉద్యోగులకు రక్షణ" కల్పించేందుకు ప్రభుత్వాలు రూపొందిస్తున్న సంక్లిష్టమైన నియమనిబంధనలు నిరుద్యోగుల పాలిట శాపంగా పరిణమిస్తున్నాయి. గత ఐదేళ్లుగా ఐరోపాలోని అనేక దేశాల్లో నెలకొన్న పరిస్థితే ఇందుకు నిదర్శనం అంటూ 'ఎకానమిస్టు' పత్రిక మార్చి 19వ తేదీ సంచికలో చేసిన వ్యాఖ్యలు తాజా పరిస్థితికి అద్దం పడతాయి. ఐరోపా దేశాల్లో నెలకొన్న ఈ పరిస్థితిని మన విధానకర్తలు గుణపాఠంగా తీసుకోవడం లేదు. యాజమాన్యాలు తాత్కాలిక పద్ధతిపై కార్మికులను పనిలోకి తీసుకోవడానికి లేదా ఉద్యోగాలను ఔట్‌సోర్సింగ్ ఇవ్వడానికీ ఇదే కారణం. వాస్తవానికి యాజమాన్యాలు అవలంబిస్తున్న ఈ వైఖరి వల్ల నిరుపేద కార్మికులకు అధిక వేతనాలు లభించకపోయినా, ఉద్యోగ భద్రత అంతగా లేకపోయినా అసంఘటిత రంగంలో ఉద్యోగ భద్రత అంతగా లేకపోయినా అసంఘటిత రంగంలో ఉన్న కొద్దిపాటి కార్మికులకు కల్పిస్తున్న మితిమీరిన రక్షణ ఎంతో మంది నిరుద్యోగలకు ఉపాధి లేకుండా చేస్తోందన్న మాట కాదనలేని నిజం. ఈ పరిస్థితి వారిని మరింతగా పేదరికంలోకి నెడుతోంది. మన దేశంలోని పట్టణ ప్రాంతాల్లో అసంఘటిత రంగంలో 14కోట్ల కార్మికులు ఉంటే సంఘటిత రంగంలో ఉన్న కార్మికుల సంఖ్య కేవలం 2.9

కోట్లు. అందులోనూ కోటి మంది ప్రైవేటు రంగంలోనే కొనసాగుతుండటం గమనార్హం. కార్మికులకు 'రక్షణ' కల్పించే పేరిట మన శాసనకర్తలు హ్రస్వదృష్టితో రూపొందించిన సంక్లిష్టమైన కార్మిక విధానాలవల్ల పేదలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టమే జరుగుతోందనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. అయినప్పటికీ, కార్మిక రంగంలో సంస్కరణలు తీసుకురావాలన్న ఆలోచన ఎవరికీ కలగడం లేదు.

## ప్రయోజనం లేని పథకాలు

అ సంఘటిత రంగంలోని కార్మికులకు కొంతమేరకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఇటీవల చర్యలు చేపట్టింది. అయితే అవి అసమగ్రంగానూ, అవకతవకలతో కూడినవిగానూ ఉన్నాయి. ఇటీవల రూపుదిద్దుకున్న అసంఘటిత రంగ కార్మికుల ముసాయిదా బిల్లు 2004ను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. కార్మిక సంక్షేమం కోసం రూపొందిన ఈ బిల్లు అధికార గణానికి పెద్దపీట వేసేదిలా ఉంది. అసంఖ్యాకంగా ఉన్న అసంఘటితరంగ కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కోసం కేంద్రస్థాయిలో ఓ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రాష్ట్రాల స్థాయిలోనూ ఇలాంటి బోర్డుల్ని ఏర్పాటు చేయనున్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను, యాజమాన్యాలను గుర్తించి నమోదు చేసేందుకు కార్మిక కేంద్రాలను ఏర్పాటు చేయాలని బిల్లులో ప్రతిపాదించారు. పనిలోపనిగా కార్మికులకు 'మార్గదర్శకత్వం' నెరపేందుకు, వారికి అవసరమైన 'శిక్షణ' ఇచ్చేందుకూ ఈ కేంద్రాలు అక్కరకు వస్తాయని పేర్కొన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల సంక్షేమంకోసం, వారి సామాజిక భద్రతకోసం ప్రభుత్వం కొన్ని పథకాలను రూపొందించి, అమలు చేస్తుందట. ఇందులో భాగంగా ఓ సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తారు. కార్మికులు, యాజమాన్యాలు వేతనాలలో చెరో ఐదుశాతం మొత్తాన్ని ఈ నిధికి జమచేస్తే, కేంద్ర ప్రభుత్వం తన వంతుగా 2.5 శాతం మొత్తాన్ని అందజేస్తుంది. యాజమాన్యాలను గుర్తించడం సాధ్యపడని సందర్భాలలో అవి చెల్లించవలసిన మొత్తాన్ని కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. అలా సమకూరిన సంక్షేమ నిధిని అవసరమైనప్పుడు కార్మికుల కోసం వినియోగిస్తారు. అంటే- భవిష్యత్తులో తమకు ప్రయోజనాలు ఒనగూడతాయన్న ఆశతో కార్మికులు, యాజమాన్యాలు భారీ మొత్తంలో డబ్బులను ముందే అధికారగణం చేతుల్లో పోయాలన్నమాట. పౌరుల సంక్షేమం కోసంవారి డబ్బుతో రూపొందించిన పథకంలో పౌరులకు ప్రత్యక్ష ప్రమేయం కల్పించకపోవడం ఎంతవరకూ సమంజసం?

ప్రభుత్వ అధీనంలో నడిచే సంక్షేమ పథకాల వల్ల కార్మికులకు ఒనగూడే ప్రయోజనాలు స్వల్పం. అవినీతి, అసమర్థత, నిర్లక్ష్యం, నాసిరకమైన సేవలు- ఇవన్నీ ప్రభుత్వ పథకాలను నీరుగారుస్తున్నాయి. ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం వంటి వాటిలో తాము వెచ్చించిన మొత్తాలతో పోలిస్తే, తమకు లభించిన ప్రతిఫలం తక్కువేనన్నది కార్మికులకు అనుభవమైన వైద్యమే. అయినప్పటికీ ఇలాంటి పథకాల వల్ల అంతోఇంతో ప్రయోజనాలు నెరవేరుతుండటానికి కారణం ఇవి సంఘటిత రంగంలోని కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించినవి కావడం. ఈ రంగంలోని కార్మికులు సంక్షేమ పథకాలకు చెల్లించవలసిన మొత్తాలను నెలనెలా నేరుగా వారి జీతాలనుంచి మినహాయించుకునే వెసులుబాటు ఉంది. అసంఘటిత రంగంలో దినసరి వేతనంపై పనిచేసే నిరుపేద కార్మికులకు రోజు గడవడమే కష్టం. అలాంటప్పుడు సంఘటిత రంగంలోని కార్మికుల మాదిరిగా వారు తమ వేతనం లోంచి నెలనెలా కొంత మొత్తాన్ని కేటాయించగలరనుకోవడం పొరపాటు.

అసంఘటిత రంగ కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడవలసిందే. వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు సరైన అవకాశాలనూ అందించవలసిన అవసరం ఉంది. అయితే అందుకోసం ఉద్దేశించిన ముసాయిదా బిల్లు మాత్రం వారి ప్రయోజనాలకు అద్దం పట్టేదిగా లేదు. కార్మికుల సంక్షేమార్థం సమర్థమైన విధంగా భద్రతా ప్రమాణాలను రూపొందించాలి. వారి సామాజిక భద్రతకోసం ఉద్దేశించిన పథకాలకు సంబంధించిన చెల్లింపులు, పోస్టాఫీసులు వంటి సంస్థల ద్వారా జరగాలి. వారికి అధునాతనమైన వైద్యసేవలు అందేలా పథకాల రూపకల్పన జరగాలి. కార్మికులకు ఉద్దేశించిన శిక్షణ కార్యక్రమాలు అధికోత్పత్తికి దోహదపడేవిగా ఉండాలి. అసంఘటిత రంగ కార్మికులకు గృహ వసతి కల్పించేందుకు అవసరమైన పథకాలను రూపొందించాలి. ఇవన్నీ చేపట్టినప్పుడే కార్మికుల జీవితాలలో వెలుగులు విరజిమ్ముతాయి. కేవలం సదుద్దేశాలు ఉన్నంత మాత్రాన చాలదు. వాటిని వాస్తవిక దృక్పథంతో, సరళమైన విధానాల ద్వారా అమలు చేసినప్పుడే ప్రయోజనం సిద్ధిస్తుంది. ◆

*(భవిష్యత్ భారతం, ఏప్రిల్ 11, 1998)*

# నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి

- ఎంత పెంచుకుంటే అంత ఉపాధి
- ప్రస్తుతం రాష్ట్ర అవసరాలకు తగిన నైపుణ్యం లేదు
- భవిష్యత్తులో భారీగా పెరగనున్న లోటు
- కీలక రంగాల్లో పెద్ద ఎత్తున శిక్షణ అవసరం

రాష్ట్రంలో అడుగడుగునా వెలసిన చదువుల కర్మాగారాల నుంచి ఏటా లక్షల మంది యువత పట్టాలు పుచ్చుకొని బయటికి వస్తున్నారు. కాళ్లరిగేట్లు ఏళ్ల తరబడి తిరిగినా అర్హతకు తగిన ఉద్యోగాలు లేవని వాపోతున్నారు. నిజానికి రాష్ట్రంలో ఉపాధికి కొరత లేదు. ఉన్నదల్లా నైపుణ్యాల కొరతే. నైపుణ్యం కలిగిన వారికి రాష్ట్రంలో ఉజ్వల భవిష్యత్తు ఉంది. వచ్చే పదేళ్లలో (2022 కల్లా) రాష్ట్రంలో పని చేయగలిగిన శక్తి ఉన్న మనుషుల సంఖ్య 4.44 కోట్లకు పెరుగుతుంది. ఇందులో 85 శాతం కొత్తగా ఆవిర్భవించిన మానవ వనరులే. అంటే ఇప్పుడు పనిచేస్తున్న వారిలో 15 శాతం మందే అప్పటికి పని చేస్తుంటారన్న మాట. రాష్ట్రం కొత్త అవకాశాలను అందిపుచ్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకుని ముందుకు నడుస్తుందా? లేదా తిరోగమిస్తుందా? అన్నది ఈ నాలుగున్నర కోట్ల మంది పని చేయగలిగిన పౌరుల నైపుణ్యాలను పెంపొందించడం పైనే ఆధారపడి ఉంటుంది. రాష్ట్రంలో మరో ఐదేళ్లలో దాదాపు 63 లక్షల మంది వివిధ నైపుణ్యాలు కలిగిన శ్రామిక శక్తి కొత్తగా అవసరం పడతారు. ఆ తర్వాత మరో ఐదేళ్లలో మరో 48 లక్షల మంది నిపుణులైన మానవ వనరుల్ని తీర్చిదిద్దుకొని సిద్ధం చేసుకోవాలి. ముఖ్యంగా నిర్మాణరంగం, పర్యాటక అతిథ్య రంగాలు, బ్యాంకింగ్, బీమా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధారిత సేవలకు భారీ డిమాండ్ రానుంది. జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్ (ఎన్ఎన్డీఎన్) రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు, భవిష్యత్తులో అవసరమైన నైపుణ్యాలు, జిల్లాల్లో ఎక్కడెక్కడ ఎలాంటి అవకాశాలు రాబోతున్నాయి, ఏ రంగాల్లో శిక్షణ దృష్టి సారించాలి, పారిశ్రామిక అవసరాలు, భాగస్వామ్యం వంటి కీలకాంశాలపై సమగ్ర నివేదికను విడుదల చేసింది. భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), ఐటీ సంస్థ యాక్సెంచర్ ఈ నివేదిక రూపకల్పనలో భాగస్వామ్యం పంచుకున్నాయి.

***నివేదికలో ముఖ్యాంశాలు***

- భవిష్యత్ అవసరాలకు అందుబాటులో ఉండే నైపుణ్యానికి భారీ అంతరం ఉండబోతోంది. వచ్చే ఐదేళ్లలోనే ఈ కొరత ఎక్కువగా ఉండబోతోంది.
- ఇప్పటినుంచే ప్రాధాన్య రంగాల్లో నైపుణ్యాల పెంపునకు కార్యాచరణ అవసరం. ఆ మేరకు చొరవ తీసుకోకుంటే ఆ తర్వాత ఐదేళ్లలోనూ నిపుణుల కొరత తీవ్రంగా వేధించనుంది.
- వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉపాధి అవకాశాలు దారుణంగా పడిపోతాయి. ఈ రంగాల్లోని వారు రంగాల వైపు మళ్లుతారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలవారిని పెంచుకోవాలి.
- నిర్మాణరంగం, అతిథ్య, బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, మైనింగ్ క్వారీయింగ్, వస్తూత్పత్తి, రసాయనాలు, ఔషధాలు, లోహాలు, లోహ ఉత్పత్తులు, వస్త్రాలు, తోళ్ల పరిశ్రమ, రవాణా రంగాల్లో నైపుణ్యం కలవారి అవసరం బాగా పెరుగుతుంది.
- ప్రధానంగా మహబూబ్‌నగర్, కరీంనగర్, గుంటూరు, విశాఖపట్నం, నెల్లూరు జిల్లాలు మానవ వనరుల కొరత తీర్చనున్నాయి.



- వృత్తి విద్య శిక్షణ అత్యంత కీలకం కానుంది. మౌలిక సదుపాయాలు బాగున్నా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌ను మార్చాల్సిన అవసరం ఉంది.
- శిక్షణల కోసం పబ్లిక్-ప్రయివేటు భాగస్వాములను పెంచాలి. నైపుణ్యం కల శిక్షకులను తయారు చేయాలి. మార్కెట్‌కు అవసరమైన అనుసంధానమైన కోర్సులను రూపొందించాలి. డ్రాప్ అవుట్‌లను తగ్గించాలి. యువత ఆకాంక్షలకు అనుగుణంగా వృత్తి విద్య కోర్సులను రూపొందించాలి.
- రాష్ట్ర ప్రభుత్వం ఆయా రంగాల్లో నైపుణ్య శిక్షణ సంస్థలతో అవగాహనతో ముందుకు వెళ్లాలి. జాతీయస్థాయి శిక్షణ ప్రమాణాలను కలిగి ఉండేలా పరిశ్రమ-యువతతో సంప్రదించి వీటిని రూపొందించాలి.
- ప్రాక్టికల్ శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి, ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ ఇవ్వాలి.
- పరిశ్రమల భవిష్యత్ అవసరాలను గుర్తించడం ప్రభుత్వం, శిక్షణ సంస్థల ప్రధాన బాధ్యత.
- పరిశ్రమలు తరచూ శిక్షణ సంస్థలతో అవసరమైన మానవ వనరుల గురించి చర్చించాలి. పరిశ్రమలు కూడా శిక్షణ కోర్సుల సిలబస్‌ను రూపొందించడంలో సహకరించాలి.
- పట్టణీకరణ నేపథ్యంలో నిర్మాణరంగం ఎంతో పెరగనుంది. జిల్లాల్లో డిమాండ్ 49 శాతం దాకా పెరగనుంది. మొత్తం పెరుగుదలలో నిర్మాణరంగం వాటా ఐదు శాతంగా ఉంటుంది.
- తయారీ, కోక్, పెట్రోల్, అణు ఇంధన రంగాల్లో అత్యధికంగా 157 శాతం వరకూ పెరుగుదల ఉంటుంది. రబ్బర్, ప్లాస్టిక్ తయారీ రంగం డిమాండ్ 127 శాతం మేర తగ్గనుంది.
- 2021-22 నాటికి వాహనరంగం, వాహన రంగ పరికరాల రంగంలో 1.6 లక్షల మంది అవసరమవుతుంది.
- వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల నుంచి పారిశ్రామిక రంగానికి భారీగా మారనున్నాయి.

### మహబూబ్‌నగర్ జిల్లాలో ఇలా

మహబూబ్‌నగర్ జిల్లా రెండో అతి ఎక్కువ శ్రామిక శక్తి ఉన్న జిల్లా. తక్కువ అక్షరాస్యత (56.06%) ఉంది. పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లా. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరువగా ఉండటంతో ఎగుమతి లక్ష్యంగా ఏర్పాటు చేసే పారిశ్రామిక యూనిట్‌లకు అవకాశం ఉంది.

### గుంటూరు జిల్లా

పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా ప్రాధాన్యమున్న మూడో జిల్లా. పత్తి, మిరప, పొగాకు వంటి వాణిజ్య పంటలు పండించే జిల్లా. సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయి. అగ్రోఫుడ్ ఇండస్ట్రీస్, పర్యాటక, సేవా రంగానికి అవకాశం వుంది.

### రంగారెడ్డి జిల్లా

హైదరాబాద్ చుట్టుపక్కల విస్తరించి ఉన్న ఈ జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందింది. మౌలిక సదుపాయాలు, సమాచార, రవాణా వ్యవస్థను కలిగి ఉన్న జిల్లా ఇది.

| | 2012-2017 | | | 2017-2022 | | |
|---|---|---|---|---|---|---|
| పరిశ్రమ | నైపుణ్యం | సాధారణ నైపుణ్యం | కనీస నైపుణ్యం | నైపుణ్యం | సాధారణ నైపుణ్యం | కనీస నైపుణ్యం |
| వ్యవసాయ, అనుబంధ | 27174 | 135869 | 516304 | -43671 | -218353 | -829741 |
| మైనింగ్, క్వారీ | 43024 | -1356 | 40237 | 24864 | 19536 | 26640 |
| నిర్మాణం | 813170 | 996003 | 686462 | 806854 | 864486 | 1290966 |
| పర్యాటక, ఆతిథ్య | 1695005 | -223513 | -308969 | 582497 | 262124 | 174749 |
| రవాణా, గోదాములు | 128843 | 65637 | 21879 | 122803 | 62560 | 80853 |
| ఐటీ, ఐటీ అనుబంధ | 249323 | 26101 | 4758 | 258434 | 27055 | 4932 |
| బ్యాంకింగ్, ఆర్థిక సేవలు | 504792 | 61062 | 13769 | 390280 | 175626 | 117084 |
| స్థిరాస్తి | 118867 | 160999 | 24445 | 72667 | 77858 | 116268 |
| ఇతర సేవలు | 263940 | -199304 | -181260 | -140278 | -64710 | -38611 |
| ఇంధనం, తాగునీటి సరఫరా | 4036 | 2200 | 1837 | 4036 | 2422 | 1615 |
| ఫుడ్ ప్రాసెసింగ్ | 28575 | -163 | 28738 | 28575 | 17145 | 11430 |
| రసాయన, ఔషధ | 62976 | 33730 | 29247 | 62976 | 37786 | 25191 |
| బొగ్గు, పెట్రోలియం | 11351 | 6383 | 4963 | 11351 | 6811 | 4541 |
| రబ్బరు, ప్లాస్టిక్ | 37201 | 20589 | 16612 | 37201 | 22321 | 14881 |
| ఆటో, ఆటో పరికరాలు | 38400 | 19875 | 18525 | 41839 | 25103 | 16736 |
| లోహ, అనుబంధ | 29238 | 12802 | 16435 | 29238 | 17543 | 11695 |
| వస్త్ర, తోలు | 71070 | 37158 | 33912 | 71070 | 42842 | 28428 |
| కలప, పేపరు | 14100 | 6938 | 7162 | 14100 | 8460 | 5640 |
| మొత్తం | 4141086 | 1161009 | 975063 | 2374837 | 1386414 | 1003295 |

**కర్నూలు జిల్లా**

ఈ జిల్లాలో పట్టణ ప్రాంత జనాభా 28.26 శాతం. నూనె మిల్లులు, జౌళి, పాలిషింగ్ యూనిట్, సిమెంట్, రసాయన పరిశ్రమలు, పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, బేరింగ్‌లు, బోల్ట్‌లు, గ్రైండర్లు, ఇండస్ట్రియల్, పారిశ్రామిక శుద్ధి కర్మాగారాలు.

### రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సినవి

- నిర్మాణ, పర్యాటక, అతిథ్య, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, తయారీ, రవాణా, సరకు రవాణ వంటి రంగాల్లో శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయాలి.
- నాణ్యమైన శిక్షణ ఇచ్చేందుకు శిక్షకులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలి.
- అసంఘటిత రంగంపై దృష్టి సారించి టెక్స్‌టైల్స్, తోళ్ల ఉత్పత్తి, ఇమిటేషన్ జ్యూయలరీ వంటి రంగాల్లో అవసరమైన శిక్షణ ఇవ్వాలి.
- వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో శిక్షణ మెరుగుపర్చాలి.
- పరిశ్రమలు, జాతీయ నైపుణ్య పెంపు వంటి సంస్థలతో కలిసి రాష్ట్ర స్థాయిలో నైపుణ్య పెంపు కార్యక్రమాలు రూపొందించాలి.
- ఈ గవర్ననెన్స్‌ను బలోపేతం చేసి ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో డేటాబేస్‌ను మెరుగుపర్చాలి.
- ప్రభుత్వం, పరిశ్రమలు, శిక్షణ ఇచ్చేవారితో భాగస్వామ్యంతో కార్యక్రమాలు చేపట్టాలి.
- జాతీయస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా సిలబస్‌ను మెరుగుపర్చాలి.
- శిక్షణ సంస్థల్లో మౌలిక వసతులు పెంచాలి.
- ఉద్యోగశిక్షణలో ఇంటర్న్‌షిప్‌ను ప్రోత్సహించాలి. ◆

## జిల్లాల వారీగా...

జిల్లాల వారీగా నిపుణులైన మానవ వనరుల(వర్క్‌ఫోర్స్) అవసరం చాలా ఉంది. రానున్న పదేళ్లలో అక్కడ పెరిగే ఉపాధి అవకాశాల నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న కార్మికులకు, అక్కడి అవసరాలకు భారీ తేడా ఉంది. ఈ వివరాలు...

| | 2012–17 | | 2017–2022 | |
|---|---|---|---|---|
| జిల్లా | ప్రస్తుత వర్క్‌ఫోర్స్ | అవసరమైన వర్క్‌ఫోర్స్ | అందుబాటులోని వర్క్‌ఫోర్స్ | అవసరమైన వర్క్‌ఫోర్స్ |
| శ్రీకాకుళం | 7000 | 99000 | 2000 | 58000 |
| విజయనగరం | 8000 | 129000 | 4000 | 87000 |
| విశాఖపట్నం | 11000 | 372000 | 4000 | 232000 |
| తూర్పుగోదావరి | 12000 | 245000 | 6000 | 121000 |
| పశ్చిమగోదావరి | 10000 | 169000 | 5000 | 89000 |
| కృష్ణా | 16000 | 217000 | 7000 | 126000 |
| గుంటూరు | 18000 | 179000 | 8000 | 92000 |
| ప్రకాశం | 11000 | 134000 | 6000 | 74000 |
| నెల్లూరు | 9000 | 166000 | 4000 | 112000 |
| చిత్తూరు | 15000 | 178000 | 7000 | 108000 |
| కడప | 8000 | 125000 | 4000 | 71000 |
| అనంతపురం | 13000 | 147000 | 7000 | 71000 |
| కర్నూలు | 14000 | 138000 | 7000 | 70000 |
| మహబూబ్‌నగర్ | 13000 | 140000 | 6000 | 87000 |
| రంగారెడ్డి | 28000 | 326000 | 10000 | 180000 |
| హైదరాబాద్ | 13000 | 298000 | 7000 | 168000 |
| మెదక్ | 10000 | 219000 | 4000 | 132000 |
| నిజామాబాద్ | 8000 | 124000 | 3000 | 78000 |
| ఆదిలాబాద్ | 7000 | 119000 | 3000 | 63000 |
| కరీంనగర్ | 12000 | 189000 | 4000 | 116000 |
| వరంగల్ | 15000 | 120000 | 6000 | 65000 |
| ఖమ్మం | 11000 | 157000 | 6000 | 93000 |
| నల్గొండ | 14000 | 152000 | 6000 | 84000 |
| **మొత్తం** | **285000** | **1161000** | **126000** | **2375000** |

పరిశ్రమ డిమాండ్‌కు, అందుబాటులోని మానవ వనరుల లభ్యత పరిశీలిస్తే... భారీగా లోటు ఉన్నట్లు కనిపిస్తోంది. రానున్న ఐదేళ్లకు పరిశ్రమ అవసరాలకు నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత 24.80 లక్షలుగా ఉంటుందని సర్వేలో వెల్లడైంది. 2017-2022 నాటికి అప్పటి అవసరాల మేరకు ఈ లోటు 11.90 లక్షలుగా కొనసాగుతుంది.

### 2012–2017 నాటికి (లక్షల్లో)

| కేటగిరీ | డిమాండ్ | అందుబాటులోని మానవ వనరులు | లోటు |
|---|---|---|---|
| నైపుణ్యం | 41.41 | 2.85 | 38.55 |
| సాధారణ నైపుణ్యం | 11.61 | 2.25 | 9.35 |

### 2017–22 నాటికి (లక్షల్లో)

| కేటగిరీ | డిమాండ్ | అందుబాటులోని మానవ వనరులు | లోటు |
|---|---|---|---|
| నైపుణ్యం | 23.74 | 1.24 | 2.50 |
| సాధారణ నైపుణ్యం | 13.86 | 3.82 | 10.04 |

# రాష్ట్ర విభజన బిల్లుకు 12 సవరణలు

## జేపీ ప్రతిపాదన

రాష్ట్ర విభజన ప్రక్రియ రాయలసీమ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసేలా ఉందని, దీనిని సరిదిద్దాలని లోక్‌సత్తా పార్టీ డిమాండ్ చేసింది. రాయలసీమను సీమాంధ్రలో భాగంగానే ఉంచుతూ ప్రత్యేక ఆర్థిక ప్రతిపత్తి కల్పించాలని కోరింది. దక్షిణాదిలో పన్నుల రాయితీ ఉన్న ప్రాంతం ఒక్కటీ లేదు. రాయలసీమ ప్రాంతానికి పన్ను రాయితీలిచ్చి పెట్టుబడులకు కేంద్రంగా మార్చాలనీ ఆ పార్టీ సూచించింది. ఒకవేళ ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటే రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంగా చేయాలన్న అభిప్రాయాన్ని లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ్ వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై శాసనసభ స్పీకర్ నాదెండ్ల మనోహర్‌కు ఇటీవల సమర్పించిన నివేదికలో బిల్లులోని 12 అంశాలకు జేపీ సవరణలు ప్రతిపాదించారు. వాటిలో కొన్ని సవరణలు... వాటికి కారణాలు...

### మూడు ప్రాంతాల భవిష్యత్తు కోసం

రాష్ట్రాన్ని బలవంతంగా కలిపి ఉంచడం సాధ్యం కాదు. తెలంగాణ ఏర్పాటును ఆపే దశ దాటిపోయింది. అదే సమయంలో విభజన ప్రక్రియ సరిగా లేకపోవడంతో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరగనుంది. న్యాయం చేసే బాధ్యతను కేంద్రమే తీసుకోవాలి. పరిష్కారాల్ని చట్టబద్ధంగా ఏర్పాటు చేయాలి. సమైక్య రాష్ట్రంలో కంటే విభజన తర్వాత మూడు ప్రాంతాల భవిష్యత్తు బాగుండేలా ఏర్పాట్లుండాలని జేపీ పేర్కొన్నారు.

### దక్షిణాదికీ పన్ను ప్రోత్సాహకం

కోస్తాంధ్ర ఆదాయం రూ. 47,937 కోట్లయితే, ఖర్చు 47,253 కోట్లు. సుమారు రూ. 684 కోట్ల మేర మిగులుంది. రాయలసీమ ఆదాయం రూ. 18,215 కోట్లు. ఖర్చు రూ. 25,220 కోట్లు. లోటు రూ.7,005 కోట్లుంది. ఈ లోటును పూడ్చటానికి బిల్లులో ఏర్పాట్లుండాలి. రాష్ట్రాల్లో కేంద్రం తాను విధించే పన్నుల నుంచి హిమాచల్ ప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాలకు మినహాయింపు ఇచ్చింది. దక్షిణాదిలో కేంద్ర ప్రభుత్వ పన్నుల ప్రోత్సాహకమున్న ప్రాంతం ఒక్కటీ లేదు. రాయలసీమలోని నాలుగు జిల్లాలకు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించి.. సెంట్రల్ ఎక్సైజ్, ఆక్ట్రాయ్, కస్టమ్స్, అమ్మకం పన్ను వంటి రాయితీలివ్వాలి. తద్వారా బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ముంబయి వంటి నగరాలతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి భారీ ఎత్తున పెట్టుబడులు రాయలసీమకు వస్తాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రూ. 7వేల కోట్ల లోటును భర్తీ చేయడంతో పాటు మిగులు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. సీమ భవిష్యత్తుకు భరోసా కలిగించేలా బిల్లులో ఈ మేరకు సవరణ చేయాలి.

రాయలసీమ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరితే, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక ప్రతిపత్తితో కూడిన రాష్ట్రంగా ప్రకటించేలా బిల్లులో మార్పులు చేయాలి.

### పులికాట్‌కు కాలుష్యం కాటు

ప్రతిపాదిత ఓడరేవును దుగరాజపట్నంలో కాకుండా రామాయంపట్నానికి మార్చాలి. దుగరాజపట్నంలో ఓడరేవు నిర్మాణ ప్రతిపాదన అర్థరహితం. ఇది పులికాట్ సరస్సుకు సమీపంలో ఉంది. ఈ పోర్టు వల్ల సరస్సుకు కాలుష్యం ముప్పు ఏర్పడుతుంది. భూసేకరణ సమస్య ఉంటుంది. దీనికి దగ్గరలోనే ఒకవైపు చెన్నైలో, మరోవైపు కృష్ణపట్నంలో పోర్టులు వరుసగా ఉండటం వల్ల ఉపయోగం పెద్దగా ఉండదు. అదే రామాయంపట్నంలో అయితే సముచితంగా ఉంటుంది. స్థలం సమస్య ఉండదు. మూడు పోర్టుల మధ్య తగినంత దూరమూ ఉంటుంది. ◆

# రాజకీయమా? రాక్షసత్వమా?

- శాసనసభ విఫలమైంది
- చిత్తశుద్ధితో చర్చించి సామరస్యపూర్వక పరిష్కారాన్ని చూపాలి
- శాసనసభ్యులకు జేపీ సూచన

"రాష్ట్రంలో జరుగుతున్నది రాజకీయమా? రాక్షసత్వమా? ప్రజలకు నాయకత్వం వహిస్తున్నది నాయకత్వమా.. దోపిడీదారుల గుంపా? ప్రజలపట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడంలో ఈ శాసనసభ విఫలమైంది". అని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు "నాయకత్వమంటే శాసనసభను జరక్కుండా అడ్డుకోవడం కాదు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం హీరోయిజం కాదు. విద్వేషాలు రెచ్చగొట్టకపోతే ఓట్లు రావు, ఓట్లు రాకపోతే అధికారం దక్కదన్న భయం ఈ నాయకులది. ప్రజల మధ్య చిచ్చుపెట్టి, అధికారాన్ని దక్కించుకుని తమ సంతానానికి పదవులను కట్టబెట్టాలని చూస్తున్న ఇలాంటివారు నాయకులా?" అని మండిపడ్డారు. రాష్ట్ర విభజన ముసాయిదా బిల్లుపై సభలో చిత్తశుద్ధితో చర్చించి, ఎవరికీ నష్టం జరగకుండా సమగ్ర, సామరస్యపూర్వక పరిష్కారాన్ని చూపే బాధ్యతను సభ్యులు నిర్వర్తించాలన్నారు. "బిల్లులో ఏం తప్పులున్నాయనేదీ సమగ్రంగా చర్చించి, అందరి ఆకాంక్షలను నెరవేరుస్తూ నిజాయితీగా ఒక పరిష్కార మార్గాన్ని చూపిద్దాం. అన్ని ప్రాంతాల ప్రయోజనాల పరిరక్షణ కోసం అందరం కలిసి ఢిల్లీపై దండెత్తుదాం" అని శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు. "రాష్ట్రంలో 13వ శాసనసభ ఏ దుర్ముహూర్తాన ఎన్నికైందో తెలియదు కానీ, నాలుగున్నరేళ్లుగా సభలో అర్థవంతమైన చర్చ ఒకటీ జరగలేదు. 2013లో కేవలం 25 రోజులే సభలో కూర్చుంటే అందులో 25 గంటలు కూడా చర్చ సాగలేదు. ప్రజలు ఈ సభను చూసి చెప్పలేని భాషలో తిట్టుకుంటున్నారు. వీళ్ల పీడ ఎప్పుడు విరగడవుతుందా అని ఆక్రోశాన్ని వెల్లగక్కుతున్నారు. విఫలమైన ఈ సభ అంతమవుతున్న సమయంలోనైనా సభ్యులు కళ్లు తెరవాలి. ఇప్పటికైనా పశ్చాత్తాప పడాలి" అని పేర్కొన్నారు.

తెలుగుజాతి మధ్య ఐక్యతను కొనసాగించండి. వారి మధ్య ఐక్యతను పెంచేందుకు ప్రయత్నించాలని సూచించారు. సభలో గందరగోళాన్ని సృష్టించిన కాంగ్రెస్, దాన్ని పెంచి పోషించిన తెదేపా, విద్వేషాలు రెచ్చగొడితేనే ఓట్లు సీట్లు వస్తాయని బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడిన తెరాసలే శాసనసభ జరుగుతున్న తీరుకు బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రం ఒక్కటిగా ఉన్నా, లేదా రెండు మూడు అయినా, తెలుగుజాతి మధ్య విద్వేషాలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుగా మనపై లేదా అని వ్యాఖ్యానించారు. దేశ సంపదను దోచుకుంటున్న నేతల విషయంలో తెలుగు ప్రజలే తేల్చుకోవాలని అన్నారు. ప్రజలు కళ్లు తెరవకపోతే ఇదే నాయకలు మళ్లీ మీ భవిష్యత్తును శాసించే వారవుతారని హెచ్చరించారు. మంత్రివర్గం ఒక్క అంశంలోనూ మంత్రివర్గంలా వ్యవహరించడం లేదని మండిపడ్డారు. కేంద్రంలో మన ఖర్మ కొద్దీ వాజమ్మ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు.

### రాష్ట్రంలోనూ రాజకీయ ప్రక్షాళన

ఢిల్లీలో జరిగినట్లే రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హైదరాబాద్, రాయలసీమ అన్ని ప్రాంతాల్లోనూ రాజకీయ ప్రక్షాళన జరగనుందని జేపీ ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణం చేసి ఇప్పుడు అదే రాజ్యాంగాన్ని ఖననం చేయడం తగునా అని తోటి శాసనసభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ◆

## అపరిష్కృతంగానే వున్న 2009 ఎన్నికల కేసులు

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే...

● వివరాలు వెల్లడించిన సుపరిపాలన వేదిక

2009 ఎన్నికల సందర్భంగా జరిగిన నేరాలకు త్వరితగతిన శిక్ష పడకపోవడం వల్ల అసాంఘిక శక్తులు తిరిగి రెచ్చిపోయే అవకాశముందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ కేసులను వేగంగా విచారించి నేరస్థులను శిక్షించాలని సుపరిపాలన వేదిక (ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్) డిమాండ్ చేసింది. తద్వారా 2014 ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరింది. 2009 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నమోదు చేసిన కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిని వేదిక సభ్యులు సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించి.. విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వేదిక అధ్యక్షులు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రెడ్డపరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల అనంతరం నాలుగున్నరేళ్ల కాలంలో చిన్న కేసులకు సంబంధించి శిక్షలు పడకపోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లోపు అన్ని కేసులను విచారించాలని, దీనికి న్యాయవ్యవస్థ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. సంస్థ కార్యదర్శి, విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి ఎం.పద్మనాభరెడ్డి మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో 2472 కేసులు నమోదు కాగా 298 కేసులు కోర్టు ద్వారా, 194 కేసులు లోక్ అదాలత్ ద్వారా చిన్న చిన్న జరిమానాలతో సరిపెట్టారని తెలిపారు. ఆరు కేసుల్లో స్టే తెచ్చుకోగా.. మిగతావి అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ఎన్నికల సందర్భంగా జరిగే అక్రమాలకు తర్వాత విలువ ఉండటం లేదన్నారు. మత విద్వేషాలు, ప్రాంతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టిన వారిని.. ఎన్నికల నియమావళి, చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎన్నికల్లో అనర్హులుగా ప్రకటించే అవకాశముందని తెలిపారు. రూ. 5 జరిమానా కట్టినా అనర్హులు అవుతారని, పోలీసు శాఖ ఈ కేసులపై దృష్టి సారించడం లేదని పేర్కొన్నారు. 2004 ఎన్నికల కేసులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటం సిగ్గుచేటన్నారు. సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ రావు చెలికాని మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్ల వల్లే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.




### ఆరు కేసుల్లో స్టే

ఎన్నికల సమయంలో నమోదైన ఆరు కేసులకు సంబంధించి హైకోర్టులో స్టే తెచ్చుకున్నారని సుపరిపాలన వేదిక ప్రతినిధులు తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా పోలీసు స్టేషన్ పరిధిలో జూనియర్ ఎన్టీఆర్, తుమ్మల నాగేశ్వరరావు, నామా నాగేశ్వరరావుతో పాటు పలువురిపై నమోదైన కేసులో స్టే తెచ్చుకున్నారన్నారు. నర్సాపూర్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో ఎంపీ కనుమూరి బాపిరాజు, నాటి కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎన్వీ ప్రసాద్‌రాజు, నాటి ప్రరాపా నేతలు అల్లం మోజెస్, కావలి నాగరాజు తదితరులు స్టే తెచ్చుకున్నారని చెప్పారు. ముమ్మిడివరం, మొగల్తూరు, దేవరపల్లి పోలీసు స్టేషన్‌లలో నమోదైన కేసుల్లోనూ సంబంధితులు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారని తెలిపారు. ◆

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం : జేపీ



ప్రజాప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన స్థలాలను ఎవరు ఆక్రమించినా ఊరుకునేది లేదని, అక్రమణలు తొలగించకపోతే తామే తొలగిస్తామని చెప్పిన లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జయప్రకాష్ నారాయణ్ అన్న మాట నిలబెట్టుకున్నారని స్థానికులు అన్నారు. గోకుల్ ప్లాట్స్‌లో కొంతకాలంగా ప్రజా ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన రహదారిపై అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేయడంపై అధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు నిరసన వ్యక్తం చేశారు. అయితే అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో, అక్కడున్న అక్రమ కట్టడాలను తొలగించి, చెప్పిన మాటను నిలబెట్టుకున్నారు. దీంతో స్థానికులు లోక్‌సత్తా పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కటారి శ్రీనివాసరావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు వెలగ శ్రీనివాస్, జిహెచ్‌యంసి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కూకట్‌పల్లి నాయకులు శ్రీనివాసన్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలకు నిరసనగా జేపీ సత్యాగ్రహ దీక్ష



నగరంలో నిరాటంకంగా సాగుతున్న భూ ఆక్రమణలు, ముఖ్యంగా రోడ్లు, పార్కులు, చెరువుల కబ్జాల నివారణకు ఉద్యమించటానికి సిద్ధం కావాలని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షులు డా॥ జయప్రకాష్ నారాయణ్ పిలుపునిచ్చారు. కెపీహెచ్‌బీ కాలనీ, వసంతనగర్ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హైటెక్ సిటీకి వెళ్లే మార్గంలో రోడ్డును కబ్జా చేసి నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేసిన లోక్‌సత్తా నాయకుల మీద పోలీసులు కేసు పెట్టటాన్ని నిరసిస్తూ సంఘటనా స్థలం వద్ద జేపీ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. గోకుల్‌ఫ్లాట్స్ వద్ద హైటెన్షన్ టవర్ రోడ్డుని ఆక్రమించిన ఒక బడా నిర్మాణ సంస్థ ప్రతినిధులు గడువులోపు తామే ప్రహరీగోడను తొలగిస్తామని హామీ ఇచ్చి మాట తప్పటం వల్లే అధికారులు చెయ్యాల్సిన పనిని తమ పార్టీ కార్యకర్తలు చేస్తున్నారన్నారు. జీహెచ్ఎంసీలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని జేపీ డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. దీక్షలో లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ నాగేశ్వర్, ప్రొఫెసర్ హరగోపాల్, మాధవరావు, తమ్మారెడ్డి భరద్వాజ, లోక్‌సత్తా కూకట్‌పల్లి నియోజకవర్గం అధ్యక్షులు సత్తెయ్య, ఇన్‌చార్జి ఎన్.శ్రీనివాసన్, సీపీఎం నాయకుడు నర్సింహారెడ్డి, సీపీఐ నాయకుడు రామకృష్ణ, బిజెపి నాయకుడు బద్దం బాల్‌రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, అవేర్ ఫౌండేషన్ ప్రతినిధి నర్సింహారావు, పాలెం బస్సు బాధితుల సంఘం ప్రతినిధి డా॥ సుధాకర్ పాల్గొన్నారు.

# లోక్‌సత్తా ఆధ్వర్యంలో జబ్బార్ ట్రావెల్స్ కార్యాలయం ముట్టడి

## పాలెం బస్సు బాధితుల ధర్నా, జేపీ, కటారి తదితరుల అరెస్టు




పాలెం బస్సు బాధితులకు న్యాయం చేయాలంటూ లక్డికాపూల్‌లోని జబ్బార్ ట్రావెల్స్ కార్యాలయం ముందు లోక్‌సత్తా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జబ్బార్ ట్రావెల్స్ వారే టికెట్లు తీసుకుని ప్రయాణీకులను ఎక్కించుకున్నందున నష్టపరిహారం జబ్బార్ ట్రావెల్స్ వారే చెల్లించాలని లోక్‌సత్తా జాతీయ అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ్, రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. జేపీ మాట్లాడుతూ... 60 రోజులు గడిచినా బాధితులకు ఇన్సూరెన్స్ అందకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పాలెం బస్సు బాధితులను ఆదుకునే వరకు లోక్‌సత్తా పార్టీ పోరాటం సాగిస్తుందన్నారు. పెద్ద ఎత్తున కార్యాలయం ముందు ఆందోళన చేయడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను అరెస్టు చేశారు. జయప్రకాష్ నారాయణ్, కటారి శ్రీనివాసరావు, గ్రేటర్ లోక్‌సత్తా అధ్యక్షులు రాము తదితరులను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్లు సరోజాదేవి, హైమాప్రవీణ్ జేపీ అరెస్టును అడ్డుకున్నారు. హైమా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రయివేటు ట్రావెల్స్‌తో కుమ్మక్కు కావడం వల్లనే కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రయివేట్ ట్రావెల్స్‌కు లబ్ది చేకూర్చడానికే ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం లేదన్నారు. పాలెం బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పాలెం బస్సు దుర్ఘటన




పాలెం బస్సు దుర్ఘటనపై జెసి ప్రభాకర్ స్పందన దురహంకారానికి నిదర్శనం అని లోక్‌సత్తా మహిళా నాయకురాలు లావణ్య అన్నారు. పాలెం బస్సు బాధితులకు న్యాయం కోసం నియోజకవర్గంలోని నాగార్జున డిగ్రీ కాలేజీ, హైందవి డిగ్రీ కాలేజీ, గౌతమి డిగ్రీ కాలేజీ, ప్రియదర్శిని డిగ్రీ కాలేజీలను సందర్శించి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజీవ్, నియోజకవర్గం మహిళాసత్తా నాయకురాలు లావణ్య, రాజు, సాయి పాల్గొన్నారు.

# జేపీ అరెస్టుకు నిరసనగా ర్యాలీలు

**చిలకలూరిపేటలో...**

మహబూబ్‌నగర్ జిల్లాలో పాలెం వద్ద జరిగిన బస్సు దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని లక్డీకపూల్ వద్ద ఉన్న జబ్బార్ ట్రావెల్స్ వద్ద నిరసన చేపట్టిన జేపీ అరెస్టుకు నిరసనగా పార్టీ నేతలు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి మాదాసు భానుప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శి మురికిపూడి ప్రసాద్, సాధిక్, ఖాదర్, షరీఫ్, జానీ, సరిగమ కుమార్, మూర్తి మాష్టార్, భాషా, సిద్దిక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరులో...**

ప్రయాణీకుల భద్రతపట్ల నిర్లక్ష్యంతో, మహబూబ్‌నగర్ జిల్లా పాలెం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో ప్రయాణీకులు సజీవదహనం కావటానికి కారణమైన జబ్బార్ ట్రావెల్స్ యాజమాన్యం ప్రమాదం జరిగి రెండు నెలలవుతున్న ఇప్పటికి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించనందుకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గద్దె వెంకటేశ్వరరావు, నగర కార్యదర్శి యు.వి.సత్యనారాయణ, పశ్చిమ కార్యదర్శి యన్.వెంకటేశ్వర రావు, బి.హెచ్.వి.యన్.రాజు, తూర్పు ప్రెసిడెంట్ కె.సాంబయ్య, యం.శ్రీనాథ్, పవన్, వంశీకృష్ణ, ఎ.క్.ఖాన్, ఐజయ్య సేవ కుమార్ పాల్గొన్నారు.






## హైదరాబాద్



## పాలెం బాధితులను ఆదుకోవాలి

పాలెం బాధితులను ఆదుకోవాలని, ప్రయివేటు ట్రావెల్స్ ఆగడాలను అరికట్టాలని కోరుతూ నగరంలో పలు ప్రాంతాల్లో లోక్‌సత్తా ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కాచిగూడ రైల్వేస్టేషన్ రోడ్డులోని దివాకర్ ట్రావెల్స్ వద్ద లోక్‌సత్తా గ్రేటర్ అధ్యక్షులు దోసపాటి రాము ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

**చందానగర్‌లో ...**

గాంధీ విగ్రహం ఎదురుగా ఉన్న బస్టాండ్ వద్ద లోక్‌సత్తా నాయకులు చందానగర్ నుంచి బెంగుళూరు వెళ్తున్న దివాకర్ ట్రావెల్స్ బస్సును ఆపి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా గ్రేటర్ కార్యదర్శి జె.శ్రీనివాస్‌రెడ్డి, గోర్తి శ్రీనివాస్, శ్రీనివాస్, రంజిత్‌సింగ్, రాజేశ్వరరావు, రాజేష్, శరత్, మురళీ, సాంబిరెడ్డి, టి.వరలక్ష్మిరాణి తదితరులు పాల్గొన్నారు.

**జనవరి 30 : నియోజకవర్గ కేంద్రాలలో ప్రజా సమస్యలపై సామూహిక సత్యాగ్రహం**

# జేపీపై దాడికి నిరసనగా మహిళా నేతల అసెంబ్లీ ముట్టడి




తెరాస ఎమ్మెల్యేలను శాసనసభ నుంచి బహిష్కరించాలని లోక్‌సత్తా మహిళా నేతలు డిమాండ్ చేశారు. పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ్‌ను అవమానిస్తూ శాసనసభలో తెరాస నేతలు చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తూ అసెంబ్లీని ముట్టడించేందుకు వచ్చిన లోక్‌సత్తా మహిళా నేతలను పోలీసులు రవీంద్రభారతి చౌరస్తాలో అడ్డుకున్నారు. పోలీసులు బలవంతంగా మహిళా నేతలను వ్యాన్‌లలో ఎక్కించి నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. తెరాస నేతలు హరీష్‌రావు, ఏనుగుల రవీందర్, జూపల్లి వంటి కుసంస్కార నేతల్ని శాసనసభ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాంపల్లి ఠాణా ముందు బైఠాయించారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా లోక్‌సత్తా నాయకురాలు హైమాప్రవీణ్ మాట్లాడుతూ తమ అధినేత జేపీని అసెంబ్లీలో తెరాస నేతలు అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడవటమేనని అన్నారు.

## గుంటూరులో నిరసన ర్యాలీ




జయప్రకాష్ నారాయణ్‌ను అవమానిస్తూ శాసనసభలో తెరాస నేతలు చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తూ లోక్‌సత్తా పార్టీ నగరంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గద్దె వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు భానుప్రసాద్, దుర్గాదేవి, మస్తాన్‌రావు, వెంకయ్య, నగర నాయకులు పద్మారాణి, మున్ని, సత్యనారాయణ, నాగశ్రీ, నియోజకవర్గ నాయకులు సాంబయ్య, వెంకటేశ్వరరావు, కేశవ, మహిళా నాయకులు లక్ష్మి, సుమతి, కిరణ్మయి, మీనాక్షి, యువత రామకృష్ణ, పవన్, సేవకుమార్, సదాశివరావు, హరనాథ్‌బాబు, ఎ.కె.ఖాన్, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ కార్యాలయం వద్ద లోక్‌సత్తా ధర్నా




నల్గొండలో బాలికలపై జరిగిన అత్యాచారం, బన్సువాడలో కస్తూరిబా హాస్టల్‌లో జరిగిన ఘటనపై లోక్‌సత్తా సనత్‌నగర్ నాయకురాలు హైమాప్రవీణ్ ఆధ్వర్యంలో శిశు సంక్షేమ కార్యాలయం వద్ద లోక్‌సత్తా ధర్నా కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి సాంబిరెడ్డి, జిహెచ్‌యంసి సెక్రటరీ లావణ్య, కస్తూరి, లావణ్య, సరోజాదేవి, గౌర్తి శ్రీనివాస్, సునీత, హాసన్, టివిఆర్ చంద్ర, విజయ, సుధ, చెన్నమ్మ, రాజీవ్, అనంతలక్ష్మి, రాజు, నాగమణి పాల్గొన్నారు.

# నేతాజీలను మరిచారు.. మేతాజీలను మిగిల్చారు!




దేశంలో స్వాతంత్ర్య పోరాటానికి యువతను సక్రమైన మార్గంలో పెట్టిన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ లాంటి నేతల విగ్రహాలు బూజుపడుతున్నా పట్టించుకునే స్థాయిలో మన నేతలు, అధికారులూ లేరని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యదర్శి భీశెట్టి బాబ్జీ అన్నారు. దేశ సంపదను మింగేసిన మేతాజీలకు విగ్రహాలు పెట్టి వాటికి రక్షణ కల్పిస్తున్నారని ఆయన అన్నారు. లోక్‌సత్తా పార్టీ యువసత్తా అధ్యక్షులు డా॥ నవీన్ మాట్లాడుతూ.. మంచి రాజకీయం కోసం లోక్‌సత్తా యువత పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు నాయుడు వేణుగోపాల్, ఉత్తర నియోజకవర్గ అధ్యక్షులు ఎం.ఎస్.ఎన్.మూర్తి, డా॥ నవీన్, హర్ష, కిరణ్, నవీన్, చంటి, భాస్కర్, రామకృష్ణ, ఆలీ, ప్రకాష్, సత్తిబాబు, శ్రీనివాస్, భానూ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఆకట్టుకున్న మహిళల ఆటల పోటీలు

నూతన సంవత్సరం సందర్భంగా శ్రీమన్నారాయణ కాలనీలో మహిళలు నిర్వహించిన పలు రకాల ఆటలు ఆకట్టుకున్నాయి. గెలుపొందిన వారికి లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు గోవిందరావు, పట్టణ అధ్యక్షుడు రావెళ్ళ రవికుమార్, శెట్టి నరేంద్ర, యశ్వంత్‌లు బహుమతులు అందజేశారు.



# శ్యామలకుంట బస్తీకి పక్కా ఇళ్ళు

**సనత్‌నగర్**

శ్యామలకుంట బస్తీ సమస్య గురించి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి (హౌసింగ్) కరికల్ వల్లవన్‌ని లోక్‌సత్తా పార్టీ సనత్‌నగర్ అధ్యక్షురాలు హైమాప్రవీణ్ కలిసి వినతిపత్రం అందజేశారు. హైమాప్రవీణ్ నేతృత్వంలోని బస్తీవాసులు సెక్రటేరియట్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి బస్తీలో రాజీవ్ ఆవాజ్ యోజన పథకం క్రింద పక్కా ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. స్థలం గురించి కలెక్టర్‌కు లేఖ రాస్తానని, కలెక్టర్ నుండి క్లియరెన్స్ రాగానే ఇళ్ళ నిర్మాణం చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా హైమాప్రవీణ్ మాట్లాడుతూ పక్కా ఇళ్ళ నిర్మాణం చేపట్టే వరకు లోక్‌సత్తా పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు జ్ఞానయ్య, విజయభాస్కర్, మల్లేష్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయ్ పూలే జన్మదిన వేడుకలు

## గుంటూరులో...




బ్రిటిష్ పాలనలో స్త్రీల హక్కుల సాధనకై క్రియాశీలకపాత్ర పోషించిన భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్ పూలే జన్మదినాన్ని లోక్‌సత్తా జిల్లా కార్యాలయంలో మహిళాసత్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షురాలు పద్మారాణి మాట్లాడుతూ సావిత్రిబాయ్ పూలే పితృసామ్య వ్యవస్థని, అస్పృస్యతని నివారించాలని, స్త్రీ స్వతంత్రముగా బ్రతకాలంటే స్త్రీకి విద్య అవసరమని తెలియజేసిన మొదటి మహిళ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జి.పద్మారాణి, మున్నీ, లక్ష్మి, సుమతి, అనిత, యు.వి.సత్యనారాయణ, బి.హెచ్.వి. యన్.రాజు, వంశీకృష్ణ, పవన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లులో...

బడుగుల జీవితాలలో చిరుదివ్వెలు వెలిగించిన గొప్ప అభ్యుదయవాది సావిత్రిబాయిపూలే అని లోక్‌సత్తా పార్టీ, గుంతకల్లు ఇన్‌చార్జి రాంమోహన్ కీర్తించారు. స్థానిక లోక్‌సత్తా కార్యాలయంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె అడుగుజాడల్లో నేటి మహిళాలోకం నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు నాగార్జున, నాయకులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు



కూకట్‌పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డా।। జయప్రకాష్ నారాయణ్ కూకట్‌పల్లి మరియు ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లలో 69.44 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. మొదట కూకట్‌పల్లి డివిజన్‌లో 6 లక్షలతో ప్రశాంత్‌నగర్‌లో నైనా గార్డెన్స్ దగ్గర ఆర్.సీ.సీ. పైపులైను పనులు, ప్రశాంత్‌నగర్‌లో 4.99 లక్షలతో పైనీర్ కళాశాల మిగిలిన ప్రహరీగోడ నిర్మాణ పనులు, ప్రశాంత్‌నగర్‌లో 18.7 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. తరువాత ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో సాయినగర్ కాలనీలో 9.8 లక్షలతో యు.జి.డి. రీమోడలింగ్ పనులు, నవజీవన నగర్ పార్కు దగ్గర 9.95 లక్షలతో సీసీ రోడ్డు పనులు మరియు సిండికేట్ బ్యాంక్ కాలనీలో 10 లక్షలతో డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము సత్తయ్య, ఎన్.శ్రీనివాసన్, వంశీప్రసాద్, ఉపేందర్ రెడ్డి, కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాదినేని ప్రసాద్, గంగాభవాని, జీవనలత, దాతారావు, సులోచన, సుబ్రహ్మణ్యం, కైలాష్, కిషోర్ కుమార్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో స్వామి వివేకనందుని జయంతి




గుంటూరు జిల్లాలోని లోక్‌సత్తా పార్టీ కార్యాలయంనందు స్వామి వివేకానంద 150వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గద్దె వెంకటేశ్వరరావు యువతనుద్దేశించి మాట్లాడుతూ భారతదేశ సమైక్యతను జాతీయతా భావాన్ని పెంపొందించేందుకు వివేకానంద బోధనలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నరసింహయాదవ్, నగర అధ్యక్షురాలు పద్మారాణి తదితరులు మాట్లాడారు.

# విలువలు నింపిన మహనీయుడు




సమాజంలో విలువలు నింపిన మహనీయుడు వివేకానందుడని వక్తలు పేర్కొన్నారు. యువసత్తా ఏయూ విభాగం ఆధ్వర్యంలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి యువసత్తా విభాగం అధ్యక్షుడు లక్ష్మునాయుడు అధ్యక్షతన వహించారు. లోక్‌సత్తా ప్రతినిధి లక్ష్మీపార్వతి, విద్యార్థి నాయకులు నాగరాజు, మధుబాబు, పితాని ప్రసాద్, సురేష్‌మీనన్, ఆనంద్ పాల్గొన్నారు.

# గ్రేటర్‌లో నీటి కాలుష్యం : కటారి

నగరంలో సరఫరా అవుతున్న నీటిలో నాణ్యత పాటించడం లేదని అన్నారు. లోక్‌సత్తా ఆధ్వర్యంలో ఐదు నియోజకవర్గాల్లో 40 నమూనాలను సేకరించగా అందులో 14 చోట్ల మెట్రో వాటర్ బోర్డు సరఫరా చేస్తున్న నీటిలో నాణ్యత లేనట్టుగా తేలిందని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు కటారి శ్రీనివాసరావు అన్నారు.

ఎల్‌బీనగర్‌లోని భవానీనగర్, చైతన్యపురి, మున్సిపల్‌కాలనీ, కర్మన్‌ఘాట్, దిల్‌సుఖ్‌నగర్, జనప్రియనగర్, అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక, శేరిలింగంపల్లిలోని ఎంఐజీ-1, ఎంఐజీ-2 బ్యాచ్‌లు, మస్లాక్‌నగర్, తారానగర్, పాపిరెడ్డికాలనీ, జూబ్లీహిల్స్‌లోని హబీబ్‌ఫాతిమానగర్, రహ్మత్‌నగర్, సనత్‌నగర్‌లోని సింధికాలనీల్లో నీటి కాలుష్యం అధికంగా ఉన్నట్లు హెచ్2ఎస్ స్ట్రిప్ టెస్ట్ ద్వారా తేలిందని తెలిపారు. భోలక్‌పూర్ సంఘటనలో 14 మంది చనిపోవడం నగర ప్రజలను కలిచి వేసిందని, అలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా మెట్రో వాటర్‌బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పి.భాస్కరరావు, ఎం.సత్యనారాయణ, గొర్తి శ్రీనివాస్, ఎం.రమేష్‌బాబు పాల్గొన్నారు.



# లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కటారి పర్యటనలు

## వాగ్దాన రాజకీయాలపై గళం విప్పండి

**అనంతపురం**

ప్రజలకు అది చేస్తాం. ఇది చేస్తాం. అంటూ వాగ్దానాలతో దగా చేసే రాజకీయ పార్టీలపై గళం విప్పాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మద్యపానానికి బానిసలై ఎన్నో లక్షల కుటుంబాలు వీధుల పాలయ్యారన్నారు. మద్యం వల్ల భర్తలను కోల్పోయిన మహిళలను ఆదుకోవడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామన్నారు. వారికి నెలకు రూ. 2 వేలు పెన్షన్ ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. 2014 ఎన్నికల్లోపు 15 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం చివరకు 4 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చినట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు. రాజీవ్ యువకిరణాల పేరుతో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పి, ఒక్క నిరుద్యోగికి కూడా ఉపయోగపడేలా ఉద్యోగాలు కల్పించ లేదన్నారు. 30న గాంధీ వర్ధంతి, సామూహిక ప్రజా సత్యాగ్రహం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సునీతాచౌదరి, రాష్ట్ర నాయకులు ఓంకార్, జిల్లా అధ్యక్షులు వేలూరు అశోక్, నగర అధ్యక్షులు ఇస్మాయిల్, రాష్ట్ర నాయకులు ఇమాం, నిజాం, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్ర విభజనకు మూల కారకుడు వైఎస్సే

**కడప**

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తున్న తెలంగాణ సమస్య ఇంత ఉధృతం కావడానికి ప్రధాన కారకులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డేనని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా రాష్ట్రంలో తమ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లాల పర్యటనలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా కడప ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004లో కాంగ్రెస్ పార్టీ గడ్డుకాలం ఎదుర్కొంటున్న సమయంలో ఎలాగైనా ముఖ్యమంత్రి పీఠం హస్తగతం చేసుకోవాలనే దురుద్దేశంతో తెలంగాణాకు అనుకూలమంటూ కేసీఆర్‌ను తెలంగాణా ప్రజలను రాజశేఖర్‌రెడ్డి నమ్మించారన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర విభజన బిల్లు విషయంలో అసెంబ్లీలో అన్ని పార్టీల నాయకులు చర్చ జరపాల్సిన అవసరముందన్నారు. లేదంటే సీమాంధ్ర ప్రజలకు తీవ్ర నష్టం జరిగే అవకాశముందన్నారు.

# లోక్‌సత్తా వైపే జనం చూపు

## శ్రీకాకుళం

లోక్‌సత్తా పార్టీ వైపే ప్రజలందరూ చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు అన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ 294 అసెంబ్లీ సెగ్మెంట్లలో, 42 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తుందని, ఏ రాజకీయ పార్టీతోనూ తమకు పొత్తు ఉండదన్నారు. పార్టీలోకి విజ్ఞులు, మేధావులు, సామాన్యులు చేరి స్వచ్ఛ రాజకీయాలకు శ్రీకారం చుట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలు కారణంగా మోసపోయిన అన్ని వర్గాలను ఒక తాటిపైకి తీసుకొచ్చి ఈ నెల 30న అన్ని తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో లోక్‌సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీశెట్టి బాబ్జీ, లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తకోట పోలినాయుడు, పంచాది రాంబాబు, పార్టీ నాయకులు వి.అప్పలరాజు, పి.ప్రవీణ్, ఎ.నాగేశ్వరరావు, బి.చిన్నం నాయుడు, పి.వైకుంఠరావు, ఆర్.చిన్నారావు, పద్మలత, జడ్డు బాలరాజు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ప్రజలు చిత్తు

## పాలకొండ

ప్రభుత్వం అమలు చేస్తున్న మద్యం విధానాలతో అన్ని వర్గాల ప్రజలు చిత్తవుతున్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రయివేటు కళాశాలలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మద్యం మహమ్మారి బారిన పడిన ప్రతి వందమందిలో 40 శాతం మంది మృత్యువాత పడుతున్నారన్నారు. మద్యానికి బానిసై మృత్యువాతపడిన వ్యక్తి భార్యకు నెలకు రెండువేల రూపాయలు పింఛన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. మద్యం మాన్పించేందుకు ప్రభుత్వమే ఓ ఆసుపత్రి ఏర్పాటు చేసి మద్యానికి బానిస కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ డిమాండ్లతో రాష్ట్రంలో అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఈ నెల 30న తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దీనికి అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో లోక్‌సత్తాను గెలిపించి అవినీతిరహిత పాలనకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీశెట్టి బాబ్జీ, జిల్లా అధ్యక్షులు పోలినాయుడు, పార్టీ నాయకులు ఎ. నాగేశ్వరరావు, పి.వైకుంఠరావు, కనకం ఆనందసాయి, చిన్నం నాయుడు, నాగరాజు, బాలరాజు పాల్గొన్నారు.

**మహిళాలతో సమావేశం**

పాలకొండ పట్టణంలోని కస్పావీధిలో మహిళలతో సమావేశం నిర్వహించారు. కుర్చీలు ఏర్పాటు చేస్తామని మహిళలు చెబుతున్నా... చాపలు తెప్పించి వీధి రోడ్డుపైనే మహిళలతో పాటు కింద కూర్చోని సమావేశం నిర్వహించారు.

# మద్యంతో వీధిన పడుతున్న కుటుంబాలు

## ఆరిలోవ

మద్యపానం వల్ల పేద కుటుంబాలు వీధిన పడుతున్నాయని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. 'మద్యం బాధిత కుటుంబాలతో మహిళా దర్బార్' పేరుతో ఆరిలోవలోని తుపాను భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు నాయుడు వేణుగోపాల్, తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు గొట్టిపాటి సాంబశివరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జనవరి 30 : నియోజకవర్గ కేంద్రాలలో ప్రజా సమస్యలపై సామూహిక సత్యాగ్రహం**

# ఎవరు ఆర్పగలరు.. ఈ మహిళల గుండె మంటలు

## పార్వతీపురం

### మద్యం బాధితుల విషాద గాథలు

మద్యం రక్కసి ఎన్నో పచ్చని జీవితాల్లో చిచ్చురేపుతోంది. రెక్కలు ముక్కలు చేసుకొని కాయకష్టం చేసే శ్రమజీవి కష్టఫలం చేతికి అందగానే మద్యానికి తగలేస్తున్నాడు. మద్యం మహమ్మారి శరీరాన్ని ఛిద్రం చేసిన తర్వాత మత్తులోనే తిరిగిరాని లోకాలను వెళ్లిపోతున్నవారు లెక్కకు చిక్కరు. బాధిత కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నా వారి వేదనస్వరాలు పట్టించుకొనే వారు ఎవరూ లేరు. యజమానులు కన్నుమూశాక.. బతుకుబండిని ఎలా నడిపించాలో తెలియక ప్రభుత్వ అధికారుల చుట్టూ కాళ్లరిగెలా తిరుగుతున్న వారు ఉన్నారు. తమను ఆదుకొనే నాధుడెవరూ కనిపించకపోగా ఛీత్కారాలు ఎదురవుతున్నాయని బాధితులు వాపోతున్నారు. లోక్‌సత్తా పార్టీ మద్యం బాధితుల పక్షాన పోరాటం చేసేందుకు నడుంకట్టిన వేళ.. వారి ఆవేదనను పంచుకున్నారు.

**పొట్టచేతపట్టుకొని...**

భర్త, మామ ఇద్దరూ మద్యానికి బానిసలై అర్ధాంతరంగా కన్నుమూశారు. కుటుంబం గడవడమే కష్టమైంది. ఈ పరిస్థితిలో కుటుంబపోషణకు కూలిపని తప్పనిసరైంది. పొట్టచేత పట్టుకొని హైదరాబాద్ వెళ్లి పనిచేసుకుంటున్నాను. ఎటువంటి ఆసరాలేదు. **- చొక్కాపు కళావతి, పార్వతీపురం**

**మత్తులో ఆటో నడపడంతో...**

మా ఆయనకు మద్యం అలవాటు లేదు. కానీ మద్యం కారణంగానే నా బతుకు చీకటయ్యింది. మా గ్రామం కురుపాం మండలం కిచ్చాడ. పార్వతీపురం వస్తుండగా ఆటో ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మద్యం తాగిన డ్రైవరు మత్తులో ఆటో నడపడం వల్లే ప్రమాదం జరిగింది. ఇప్పటివరకు ఎటువంటి సాయం అందలేదు. ఆపద్బంధు చేయూత కూడా అందలేదు.

**- గవర కాంచన, కిచ్చాడ**

**అధికారుల మాటలే బాధించాయి**

తాగుడుకు బానిసై ఆరోగ్యం పాడుచేసుకున్నారు. శరీర అవయవాలు పనిచేయడం మానేసినా తాగుడు మాత్రం ఆపలేదు. ప్రాణాలు వదిలే సమయంలో కూడా మద్యం ధ్యాసే. పింఛను కోసం అధికారుల చుట్టూ, కౌన్సిలర్లు చుట్టూ తిరిగినా ఫలితం లేదు. సరికదా.. వారి మాటలే నన్ను అధికంగా బాధించాయి. హోటల్ నడుపుకుంటూ పిల్లలను పోషిస్తున్నాను. **- కుసుమంచి లక్ష్మీ, పార్వతీపురం**

# ప్రభుత్వం మత్తు వదిలిద్దాం

## విజయనగరం

రాష్ట్రంలో బెల్టుషాపులు ఎక్కడ వున్నా ప్రభుత్వం తక్షణమే నిషేధించాలని లేకుంటే లోక్‌సత్తాయే ప్రభుత్వం మత్తు వదిలిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 24వ వార్డు మహిళలతో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొదటి నుంచి మద్యనియంత్రణ కోసం లోక్‌సత్తా పోరాటం చేస్తోందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ రాష్ట్రంలో 70 లక్షల కుటుంబాలు మద్యం బారినపడి నష్టపోతున్నారన్నారు. మద్యంబారిన పడిన అనేక కుటుంబాల్లో ఉన్న చిన్నారులు విద్యకు దూరమై వీధినపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు డి.సాయిపార్థసారధి, చింతలపూడి అప్పలరాజు, మహిళాసత్తా ఎం.సుభద్రాదేవి, పాండ్రంకి వెంకటరమణ, రాయిపద్మావతి, పి.ఉదయగౌరి, పి.వి.లక్ష్మీ, సీనియర్ నాయకులు నాయుడు పాల్గొన్నారు.

***జనవరి 30 : నియోజకవర్గ కేంద్రాలలో ప్రజా సమస్యలపై సామూహిక సత్యాగ్రహం***

# మద్యం మరణాలు ప్రభుత్వ హత్యలే : కటారి

## అనకాపల్లిలో...

మద్యం వల్ల సంభవించిన మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు అన్నారు. ఆ పార్టీ అనకాపల్లి నియోజకవర్గం సమావేశం స్థానిక గవరపాలెంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన ఆయన మాట్లాడుతూ తాగుడు వల్ల చనిపోయిన వారి కుటుంబాలను పూర్తిగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమావేశానికి పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు వేలం నూకరాజు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ, జిల్లా అధ్యక్షుడు లాల్, నియోజకవర్గ కార్యదర్శి మారిశెట్టి భాస్కరరావు పాల్గొన్నారు.

## గజపతినగరంలో...

మద్యం తాగి మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఈ నెల 30వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో రాజీవ్ యువకిరణాలు పథకంలో భాగంగా 26 లక్షల మంది ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోగా కేవలం నాలుగు లక్షల మందికి మాత్రమే ఉపాధి కల్పించారని తెలిపారు. నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీశెట్టి బాబ్జీ, జిల్లా అధ్యక్షుడు సాయి పార్థసారధి, నియోజకవర్గ అధ్యక్షుడు దేవర ఈశ్వరరావు పాల్గొన్నారు.

## శృంగవరపు కోటలో...

మండలంలోని సీతంపేట గ్రామ రామకోవెలె ఆవరణలో లోక్‌సత్తా పార్టీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు మాట్లాడుతూ మద్యానికి బానిసై ప్రాణాలు కోల్పోతున్నారని, బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించారు. మద్యం మహమ్మారితో పాటు తాగునీటి సమస్య, రాజీవ్ యువకిరణాలు అమలు తీరుపై పార్టీపరంగా పోరాటం చేస్తామన్నారు. లోక్‌సత్తా పార్టీకి ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీశెట్టి బాబ్జీ, డి.సాయిపార్థసారధి, ఎం.ఎస్.ఎన్.మూర్తి, బి.రామలక్ష్మి, గజపతినగరం, డి.ఈశ్వరరావు, డి.సూర్యారావు, కె.ప్రసాదు, ఎ.పద్మాకర్ పాల్గొన్నారు.

## గాజువాకలో...

మద్యానికి బానిసలై మృతిచెందిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిచ్చి ఆదుకోవాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గాజువాక దరి ఎస్టీ కాలనీలో ఆయన పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఓ వ్యక్తి మద్యానికి బానిసై మృతిచెందడంతో భార్య, పిల్లలు అనాధలవ్వడంతో కుటుంబం పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు బిహారీలాల్, మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, బాబ్జీ, చిన్నారావు, సత్యనారాయణ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లులో...

ప్రభుత్వం విక్రయిస్తున్న మద్యం కారణంగా 30 శాతం పేద మహిళలు వితంతువులు అవుతున్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కటారి శ్రీనివాసరావు ఆరోపించారు. రాజీవ్ యువకిరణాలు పథకం కింద ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం అబద్ధపు ప్రచారం చేసుకుంటోందని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓంకార్, రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర, కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు ఆనందాచారి, కార్యదర్శి వసంతబాబు, గుంతకల్లు నియోజకవర్గ కార్యదర్శి రాంమోహన్, నాయకులు నాగరాజు, ఖలీల్, మధుసూదన్, నాగార్జున, రవిలు పాల్గొన్నారు.

**జనవరి 30 : నియోజకవర్గ కేంద్రాలలో ప్రజా సమస్యలపై సామూహిక సత్యాగ్రహం**



అక్కయ్యపాలెం (విశాఖ)లో సభ్యత్వ నమోదు కార్యక్రమం



చిలకలూరిపేటలో పాలెం బస్సు బాధిత కుటుంబాలకు న్యాయం కోసం



గుంతకల్లులో మద్యం బాధితులతో కటారి



పాలెం బస్సు బాధిత కుటుంబాలకు న్యాయం కోసం మంత్రి బొత్స ఇల్లు ముట్టడి



కాకినాడలో మద్యంపై మహిళలతో ముఖాముఖి



గోకుల్ ఫ్లాట్ రోడ్ ఆక్రమణల తొలగింపులో మహిళాసత్తా



వెంకటరమణ కాలనీ పార్క్‌పై జీహెచ్‌ఎంసి కమీషనర్‌కు వినతిపత్రం




నంద్యాలలో జేపీ అరెస్టుకు నిరసనగా ర్యాలీ

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15 Published on 16th January, 2014




To,

Book-Post

PRINTED MATTER

If not delivered please return to:

Lok Satta Times

8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad